జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :163 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 27 గురువారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా బ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.


2లో..

## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం

అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్న కేంద్రం

కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతందని నివేదిక

దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు

# నేడు మూడు ఎమ్మెల్సీలకు ఎన్నిక

భారీగా ఏర్పట్లు చేసిన ఇసి అధికారులు

**అమరావతి:** రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరగనున్న ఎన్నికకు ఏర్పట్లు పూర్తి చేశారు. అధికారులు బ్యాలెట్ పత్రలతో తమ ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఇందుకోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాన పక్షాల అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా ఉంది. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ గురువారం జరగనుంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రచారం జరగడంతో ప్రాధాన్యం నెలకొంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కూటమి తరపున రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు తెదేపా అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారికి రెండుచోట్లా పీడీఎఫ్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. ఈ రెండు స్థానాల్ని దక్కించు కునేందుకు కూటమి పార్టీలు సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేశాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ముగ్గురు ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. అక్కడ ఏపీటీఎఫ్ అభ్యర్థికి అధికార కూటమిలోని తెదేపా, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. కొందరు భాజపా నాయకులు మాత్రం పీఆర్‌టీయూ అభ్యర్థికి మద్దతిస్తున్నారు. వైకాపా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. ఉమ్మడి గుంటూరు-కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, పాకలపాటి రఘువర్మ మరోసారి అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు. ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి పట్టభద్రుల స్థానానికి అత్యధికంగా 35 మంది, కృష్ణా-గుంటూరు స్థానానికి 25 మంది, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ



స్థానానికి పదిమంది పోటీలో ఉన్నారు. ఉత్తరాంధ్రలో నువ్వానేనా అన్నట్లుగా పోటీ ఉంది. ఇక్కడ ప్రస్తుత ముగ్గురి మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. రఘువర్మ తరఫున ఉత్తరాంధ్రలోని కొన్ని ఉపాధ్యాయ సంఘాలతో పాటు, తెదేపా, జనసేన పార్టీల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు పనిచేస్తున్నారు. బరిలోంచి వైదొలగిన సుంకరి శ్రీనివాసరావు కూడా రఘువర్మకు మద్దతుగా నిలిచారు. పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడిని ఆరెస్సెస్‌తో సంబంధం ఉన్న ఒక ఉపాధ్యాయ సంఘం బలపర్చడంతో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ సహా మరికొందరు భాజపా నేతలు ఆయనకు మద్దతిస్తున్నారు. విజయనగరం జిల్లాలో ఈ ఇద్దరు అభ్యర్థుల వర్గీయులు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకరికి, రెండో ప్రాధన్యతా ఓటు మరొకరికి పరస్పరం వేసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.



## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ

**హైదరాబాద్:** తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి.

## విపక్ష హోదా ఇవ్వాలంటేనే వణుకు

ఎక్కడ నిలదీస్తామో అన్న భయం

అందుకే కారణాలు వెతుకుతున్నారు

వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శలు

**అమరావతి:** ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుతూ అసెంబ్లీలో అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపునే ఇవ్వకుండా, ప్రశ్నించే గొంతు వినిపించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అంటే ఏదో రాజకీయపరమైన హోదాగా కూటమి పార్టీలు విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అనేది ఒక బాధ్యత, దీనివల్ల అసెంబ్లీలో ఎక్కువ సమయం ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఉండే అవకాశం వైఎస్సార్‌సీపీకి దక్కుతుందన్నారు. దీనిని కూడా వక్రీకరించడం దుర్మార్గమన్నారు. ఏపీ అసెంబ్లీలో నాలుగు పార్టీలు ఉంటే, దానిలో మూడు పార్టీలు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. మిగిలిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాల్సి ఉంది. పార్లమెంట్ చట్టం 1977 ప్రకారం సభలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధాన ప్రతిపక్షంను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం దీనిని ఏ మాత్రం

ఖాతరు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును వైఎస్సార్‌సీపీ కోరుతుంటే దీనిని రాజకీయం చేయడం దుర్మార్గం. దీనిపై కూటమి పార్టీలు చేస్తున్న ఈ విమర్శలను చూసి ప్రజాస్వామికవాదులే ఆశ్చర్యపోతు న్నారని అన్నారు. రిమ్మిది నెలల కూటమి పాలనపై ఇప్పటికే ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడా నెరవేర్చడం లేదు.

# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు

అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా

కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి

కెటిఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు

ఎఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం

మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి


2లో..

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వండి

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి

రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి

సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి




2లో..

## ప్రయాగ్‌రాజ్‌లో నాగసాధువులు

చివరి రోజు భారీగా వచ్చినట్లు గుర్తింపు


2లో..

## మహాశివరాత్రి రోజు విషాదం

గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురుల గల్లంతు

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల

# పునర్విభజన

దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.



## ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ

డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్

బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి

2లో..

ఉదయం న్యూస్

## ప్రయాగ్‌రాజ్‌లో నాగసాధువులు

ప్రయాగరాజ్:మహా కుంభమేళా చివరి రోజు కావడంతోభక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 45 రోజుల పాటు జరుగుతున్న ఈ వేడుకకు ఇప్పటివరకు 65 కోట్లమందికిపైగా భక్తులు హాజరయ్యారు. చివరి రోజు మహాశివరాత్రి సందర్భంగా నాగ సాధువులు కాశీ విశ్వనాథ ఆలయం వైపు వెళ్లి
శివుడికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందుకు సంబంధించిన దృశ్యాలను డ్రోన్ విజువల్స్ ద్వారా షూట్ చేశారు. ఈ వీడియోలో ఒకేసారి అనేక మంది సాధువులు ఒక్కసారిగా వెళ్లిన దృశ్యం ఆకట్టుకుంటోంది. ఇది ఆధ్యాత్మికంగా కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పవచ్చు. నాగ సాధువులు కుంభమేళా ముగిసిన తర్వాత, తమ ఆధ్యాత్మిక సాధన కొనసాగించడానికి మళ్లీ హిమాలయాలకు తిరిగి వెళతారు. నాగ సాధువులను సాధారణంగా హిందూ సన్యాసులుగా పరిగణించబడతారు. వీరు సాధారణ జీవనం వదిలేసి ఆధ్యాత్మికతను పాటిస్తూ కఠినమైన ధ్యానం, యోగా, ప్రార్థనలను చేస్తారు. అయితే ఈసారి మహా కుంభమేళా ముగుస్తున్న తరుణంలో మళ్లీ ఎప్పుడు ప్రారంభమవుతుందనే విషయాలను కూడా ఇక్కడ తెలుసుకుందాం. వచ్చే ఐదేళ్లలో హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రయాగ్ రాజ్ ప్రాంతాల్లో కుంభమేళా జరగనుంది. 2027లో హరిద్వార్‌లో అర్ధ కుంభమేళా నిర్వహించనున్నారు. అర్ధ కుంభమేళా అంటే ఆరేళ్లకు ఒకసారి వస్తుంది. పూర్ణ కుంభమేళా ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. చివరి అర్ధ కుంభమేళా 2021లో హరిద్వార్‌లో జరిగింది. ఈ క్రమంలో 2027లో అర్ధ కుంభమేళా నిర్వహించేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. మరోవైపు 12 ఏళ్ల తర్వాత వస్తున్న పూర్ణ కుంభమేళా ఈసారి 2027లో నాసిక్‌లో జరగనుంది. తర్వాత మహా కుంభమేళా 2169లో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమం జూలై 17, 2027న ప్రారంభమై, ఆగస్టు 17, 2027న ముగియనున్నట్లు తెలుస్తోంది. ఇది నాసిక్ నుంచి సుమారు 38 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర్‌లో జరగనుంది. 2028లో 12 ఏళ్లకు ఒకసారి జరిగే పూర్ణ కుంభమేళా ఉజ్జయినిలో జరగనుంది. ఆ తర్వాత 2030లో ప్రయాగ్‌రాజ్ లో అర్ధ కుంభమేళా నిర్వహించనున్నారు.

## మహాశివరాత్రి రోజు విషాదం

కాకినాడ: మహాశివరాత్రి రోజు తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి,
రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

# దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

న్యూఢిల్లీ,: వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధిక
ారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో
దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.



# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు



**న్యూఢిల్లీ,:** హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి
గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఅరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్లు రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్ నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

## ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

**హైదరాబాద్:** హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్-25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం
పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ÷నాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుదైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్

### శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన
### సాయంత్రం 7 గంటలకు వెళ్లాల్సిన విమానం 10:30 వెళ్లిన వైనం



**హైదరాబాద్:** శంషాబాద్ విమానాశ్రయంలో సరైన సమయానికి గమ్యస్థానాలకు చేర్చాల్సిన విమానాలు ఇలా ఆలస్యం అవడం పట్ల ప్యాసింజర్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా.. మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ప్రయాగ్‌రాజ్ వెళ్ళాల్సిన స్పైస్‌జెట్ విమానం ఆలస్యం అవడమే ఇందుకు కారణం. స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో మూడు గంటలుగా విమానం కోసం ప్రయాణికులు ఎదురుచూపులు చూస్తున్న పరిస్థితి. మూడు గంటలు అవుతున్నప్పటికీ విమానం ఇంకా బయలుదేరకపోవడంపై ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ముఖ్యంగా ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన ప్రయాణికులు విమానం ఆలస్యంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్పైస్ జెట్‌లో సాంకేతిలోపం తలెత్తిన నేపథ్యంలో ఎయిర్‌పోర్టు సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపై ప్రయాగ్రాజ్ వెళ్లే ప్రయాణికులు మండిపడుతున్నారు. కాగా.. ఇదే నెలలోనే ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం ఐదున్నర గంటల పాటు ఆలస్యంగా నడిచిన విషయం తెలిసిందే. ఈనెల 7న హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన విమానం ఆలస్యం అవడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఉదయం 10:30 గంటలకు బయలుదేరాల్సిన దాదాపు ఐదున్నర గంటలు ఆలస్యమైంది. ఐదు గంటల పాటు విమానాశ్రయంలో ప్రయాణికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికుల్లో హీరో విజయదేవరకొండతో పలువురు సినీ ప్రముఖులు ఉన్నారు. అలాగే ఇద్దరు ఐఏఎస్‌లు, ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులు కూడా ఉన్నారు. అయితే కనీస సమాచారం ఇవ్వకుండా గంటల తరబడి వెయిట్ చేయించడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు కూడా టేకాఫ్ తీసుకునేందుకు రన్‌వే వెళ్లిన విమానం ఇంజిన్ మొరాయించడంతో నిలిచిపోయింది. గుహవాటి వెళ్లాల్సిన ఇండియర్ ఎయిర్‌లైన్స్ విమానం రన్‌వే పైకి వచ్చి టేకాఫ్ అవుతున్న సమయంలో ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని గమనించిన పైలెట్ వెంటనే ఏటీసీ అధికారులు సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంజనీరింగ్ నిపుణులు అక్కడకు చేరుకుని దాదాపు గంట పాటు శ్రమించి లోపాన్ని సరిచేశారు. ఆ తరువాత విమానం గుహవాటికి బయలుదేరి వెళ్లింది. అయితే రన్‌వేకు పైకి వెళ్లిన విమానం తిరిగి పార్కింగ్ బే వైపు రావడంతో ప్రయాణికులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. అయితే తిరిగి గంటన్నర ఆలస్యంగా విమానం బయలుదేరడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## గరళకంఠుడి కృప అందరిపై ఉండాలి

**రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్**

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

# స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు



హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందన్న వ్యాఖ్యలకు మద్దతిచ్చారు. దేశానికి అత్యవసరమైనప్పుడు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగదని అన్నారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను పరిగణనలోకి తీసుకోకుండా నియోజకవర్గాల పునర్విభజన చేయడం ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిజంగానే నియోజకవర్గాల పునర్విభన చేయాలని భావిస్తే.. అది దేశానికి అందించే ఆర్థిక సహకారం వాటా ఆధారంగా ఉండాలని ప్రతిపాదించారు. దేశ నిర్మాణానికి తెలంగాణతో సహా దక్షిణాది రాష్ట్రాలు చేస్తున్న కృషిని ఎవరూ విస్మరించలేరని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.8 శాతం మాత్రమే ఉందని.. కానీ దేశ జీడీపీలో మాత్రం 5.2 శాతం కంటే ఎక్కువ వాటా అందిస్తోందని పేర్కొన్నారు.

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు
## ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

**హైదరాబాద్:** తెలంగాణలో 27న జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా
తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాం÷-రగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్టాం÷-రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వండి

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో
విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్‌ఆర్‌ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.
రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

## సంపాదకీయం

# మోడీ ద్వయం ఏమి చేయబోతున్నది ..?

ప్రధాని మోడీ, అమిత్‌షాలు నిశ్శబ్దంగా ఉన్నారంటే ఎవరికో మూడినట్లే. వారు ఏదైనా అలజడి సృష్టించే ముందు ప్రశాంతంగా ఉంటారు. ఎవ్వరికీ అంతుచక్కకుండా ఉంటారు. వారి వ్యూహాలను పసిగట్టడం వారితో ఉన్నా వారికి కూడా తెలియదు. కాంగ్రెస్ ముక్తభారత్ నినాదంతో రాజకీయాలు నెరిపిన మోడీ కొంతవరకు విజయం సాధించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు పార్లమెంటులో ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయితే ఇదొక్కటే చేయడం వల్ల ప్రజలు హర్షించరు..గుర్తించరని వారు గమనించలేక పోయారు. అందుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు గెల్చుకుని ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో అడుగుపెట్టింది. ఆ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వయనాడ్‌తో పాటు రాయబరేలీలో కూడ రాహుల్ గెలిచి, వయనాడ్‌లో చెల్లెలు ప్రియాంకను మెల్లంగా లోక్‌సభ గడప తొక్కేలా చేశారు. అంతకుముందే తల్లి సోనియా రాజ్యసభలో చేరారు. మొత్తంగా కుటుంబం అంతా పార్లమెంటులో ఉన్నారు. ఇక మిగిలింది రాబర్ట్ వాద్రా మాత్రమే. ఆయన కూడా కర్నాటక లేదా తెలంగాన నుంచి రాజ్యసభ మెట్లు తొక్కినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అయితే ఇదంతా కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న కోణం. మోడీ కోణం మరోటిగా ఉంది. కేవలం 240 సీట్లకే పరిమితమైన బిజెపి, మొన్నటి ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించలేకపోయింది. ఈ క్రమంలో మళ్లీ కమలం ఆపరేషన్ మొదలవుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తమ కాంగ్రెస్ ముక్త భారత్ వ్యూహంలో భాగంగా మెల్లగా అడుగులు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మరో ఐదేళ్ల వరకు అధికారం కోసం వేచిచూడక తప్పదు. ఈలోగా పార్టీలో ఉన్న వృద్ధనేతలకు అంతకాలం వేచిచూసే ఓపిక ఉండదు. రాజకీయాల్లో ఇప్పుడు తమ వయసురీత్యా కూడా రాజకీయాలు నెరపుతున్నారు. తాజాగా శశిథరూర్ మోడీకి దగ్గరవుతున్నారన్న సంకేతాలు...తుఫాన్‌కు ముందు ప్రశాంతత లాంటివనే చెప్పాలి. అయితే తాను పార్టీ వీడడం లేదని శశిథరూర్ స్పష్టం చేసారు. ప్రతి రాజకీయవేత్త పార్టీ మారు క్రమంలో చేసే సాధారణ ప్రకటన ఇది. అయితే ఒక్క శశిథరూర్ కోసం మోడీ ద్వయం ప్రయత్నించదని గుర్తించాలి. ఆయనతోపాటు మరికొందరి కోసం గాలం వేసివుంటారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ నాయకత్వం పట్ల విశ్వాసం లేని వారు వీరివలలో పడడం ఖాయం. కేరళలో సొంతంగా ప్రజలలోఇమేజ్‌ను ఆసరా చేసుకొని వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ఇప్పుడు పార్టీలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న రాహుల్ గాంధీపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారు. వరుసగా హర్యానా,మహారాష్ట్ర, ఢిల్లీలలో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న తర్వాత 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు అన్ని దూరం అవుతున్న సమయంలో శశిథరూర్ వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ శ్రేణులను కలవరం పరుస్తున్న మాట నిజం. 2019లో పార్టీ పరాజయం తర్వాత, 2020లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు, పలువురు ఎంపిలు, మాజీ కేంద్ర మంత్రులతో కలిసి 23 మంది పార్టీ అధినేత్రికి రాసిన లేఖలో సైతం తిరుగుబాటు ధోరణి ప్రదర్శించారు. ఈ క్రమంలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు తమదారి తాము చూసుకున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ఇకముందు సంపూర్ణ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలకు నమ్మకం పోయింది. అందుకే శశిథరూర్ తిరుగుబాటును ఆ విధంగా కొట్టిపారివేయ లేము. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్, 2022లో జరిగిన ఎన్నికల్లో గాంధీ కుటుంబం బలపరిచిన మల్లికార్జున్ ఖర్గేపై పోటీ చేసి మొత్తం 5000 మంది ఓటర్లలో 1500కు పైగా ఓట్లు సంపాదించడం పార్టీలో విస్తృత ప్రతిపాదికలో థరూర్‌కు గల మద్దతును తెలుపుతున్నది. నిజంగా ఆ నాడు థరూర్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన ప్రాతిపదికను ఏర్పరచుకొని ఉండేదని పలువురు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ను కలిసేందుకు ప్రధాని మోడీ ప్రత్యేకంగా అమెరికాకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తే, శశిథరూర్ మాత్రం ఫలవంతమైన పర్యటన అని పొగడ్తలతో ముంచెత్తారు. అక్రమ వలసదారులు అమానుష రీతిలో పంపడాన్ని మోడీ ప్రస్తావిస్తే బాగుండెడిది అని చురకలు అంటిస్తూనే టారిఫ్‌ల విషయంలో వెంటనే ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోకుండా చర్చల పేరుతో వాయిదా వేయగలిగారని కొనియాడారు. తమ రాజకీయ ప్రత్యర్థులను థరూర్ పొగడ్తలతో ముంచెత్తడం సహజంగానే కాంగ్రెస్ నేతలకు ఆగ్రహం కలిగించింది.

## మార్చి 1న లక్ష రేషన్ కార్డులు ఒక్క రోజే భారీ మొత్తంలో పంపిణీకి ఏర్పాట్లు..!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాల్లో డిస్ట్రిబ్యూషన్
మార్చి 8 తర్వాత మిగతా ప్రాంతాల్లో పంపిణీ
హైదరాబాద్: ఒక్క రోజే లక్ష రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.
మార్చి 1వ తేదీన వీటిని పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్న జిల్లాల్లో వీటిని పంపిణీ చేయడం లేదు. ఆ రోజు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుంది. ఒకే రోజు లక్ష రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లను




చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మిగతా జిల్లాల్లో మార్చి 8న అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉండగా, 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు చేస్తోంది. సుమారు 6 లక్షల వరకు కొత్త కార్డులు జారీ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాల్లో 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.
కొత్తగా రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, వికారాబాద్ జిల్లాలో 22 వేలు, నాగర్‌కర్నూల్‌లో 15 వేలు, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 13 వేల చొప్పున, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి, వనపర్తి జిల్లాల్లో 6 వేల చొప్పున, హైదరాబాద్‌లో 285 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.

## పటిష్ట బందోబస్త్ మధ్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ ల తరలింపు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్


జగిత్యాల ప్రతినిధి, ఉదయం న్యూస్

పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ఎస్పీ సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



## మధ్యతరగతి కుటుంబాలకు 2.5 లక్షల ఆరోగ్య బీమా: సీఎం చంద్రబాబు

అమరావతి, ఉదయం న్యూస్



మధ్యతరగతి కుటుంబాలకు రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనసభలో ఆయన మాట్లాడుతూ. ఎన్టీఆర్ వైద్య సేవను హైబ్రిడ్ విధానంలోకి విస్తరిస్తామన్నారు. బీమా, పీఎంజేఏవై, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు రూ.2.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత చికిత్సలు అందిస్తామని ప్రకటించారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

భక్తులతో కిటికీటలాడిన శివాలయాలు.
ఘనంగా అభిషేకాలను నిర్వహించిన భక్తాదులు.

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నందు మహాశివరాత్రి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండి భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. శివాలయాలు అన్ని శివనామస్మరణతో మారుమోగిపోయాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో శివునికి అభిషేకాలను నిర్వహించి తమ మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం పలు గ్రామాలలో నందికోలు సేవలను నిర్వహించి శివరాత్రి జాగరణను ఘనంగా నిర్వహించారు.

## రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలుండాలని ప్రార్థన
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.
దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయన్నారు.గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని, సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.



# కుంభమేళాలో హరమరమహదేవ్

### భారీగా తరలివచ్చిన భక్తజనం

### చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్:** ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్యతిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఇదిలాఉండగా.. కొన్నిరోజుల క్రితం మౌని అమావాస్య, వసంత పంచమి వంటి ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు.



## ఎన్నికల సామాగ్రిని పరిశీలించిన కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టబద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
జిల్లాలోని పోలింగ్ స్టేషన్ లా వారీగా సెక్టార్, ప్రీసెండింగ్, అదనపు ప్రీసెండింగ్ అధికారులు మీకు అంజేసిన పోలింగ్ మెటీరియల్ ను క్షుణ్ణంగా చెక్ చేసుకోవాలి. ఎలాంటి సమస్యలు వచ్చిన ఇక్కడే మాస్టర్ ట్రైనర్ లని అడిగి నివృత్తి చేసుకోవాలి. ఎలక్షణ్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు.
కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డిఓ లు సదానందం, చంద్రకళ, ఆయా మండల తాసిల్దారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఏనుగుల దాడి మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా

**రాయచోటి, ఫిబ్రవరి 26:(ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారి పల్లి మండలంలో జరిగిన ఏనుగుల దాడిలో చనిపోయిన వారికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటిస్తున్నామని, చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం సహాయంతో నగదు రహిత చికిత్స అందిస్తున్నామని, శివరాత్రి సందర్భంగా భక్తులు ఎవరు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని, గుండ్లకోన శివాలయం దగ్గరికి కేవలం నలుగురు భక్తులకు మాత్రమే అనుమతి అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు

బుదవారం రాయచోటి కలెక్టరేట్లోని విసి హాల్లో.ఈరోజు ఉదయం రెండు నుంచి రెండున్నర గంటల మధ్యలో ఓబులవారి పల్లి మండలం, వై కోట దగ్గర జరిగిన ఏనుగుల దాడి, శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు సూచనలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఉలగట్టు పాడు మరియు కన్నగుంట ఎస్టి కాలనీ లకు చెందిన కొంతమంది శివ భక్తులు... కె.వి బావి బీట్ రేంజ్ నుండి తలకోన శివాలయానికి అడవి గుండా ప్రయాణం చేస్తుండగా వై కోట గ్రామం, కె.వి భవి బీట్ రేంజ్ దగ్గర.మంగళవారం ఉదయం2:00 గంటల నుండి 2:30 గంటల మధ్యలో జరిగిన అడవి ఏనుగుల దాడిలో ముగ్గురు వ్యక్తులు చనిపోయారని, ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయని మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో నుండి వెళ్లడానికి ప్రయత్నం చేసినప్పుడు అటవీ శాఖ అధికారులు వారిని రిజర్వ్ అటవీ ప్రాంతం నుంచి వెళ్లకూడదని హెచ్చరించినప్పటికీ భక్తులు రిజర్వ్ అటవీ ప్రాంతం నుండి వెళ్లడం జరిగిందన్నారు. మార్గమధ్యంలో వారికి పిల్ల ఏనుగులు కనపడినప్పుడు గిన్నెలతో శబ్దాలు



చేయడంతో తల్లి ఏనుగులు వారి మీద దాడి చేయడం జరిగిందన్నారు. చనిపోయిన తుపాకుల మణెమ్మ, తుపాకుల చందర్ రాయుడు, వంకాయల దినేష్ ల కుటుంబాలకు ప్రభుత్వం తరపున 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. తీవ్రంగా గాయపడ్డ పరిగల రాజశేఖర్ అమర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రాణాపాయం లేదని డాక్టర్లు చెప్పినట్టుగా పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి పాపమ్మ, రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని ప్రాణాపాయం లేదని పేర్కొన్నారు. మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారని వారు కోడూరు లోని సిహెచ్సి లో చికిత్స పొందుతున్నారు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్లు చికిత్స పొందుతున్న వారి బంధువులతో మాట్లాడి వైద్య సదుపాయాల అందిస్తున్నారు అన్నారు. చికిత్స పొందుతున్న వారందరికీ క్యాష్ లెస్ ట్రీట్మెంట్ను ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. గాయాలైన వారికి చికిత్స తో పాటు రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించినట్లుగా పేర్కొన్నారు.అనంతరం శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తులందరికీ వివిధ సూచనలను చేశారు. బుధవారం శివ శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులెవరు అడవి లోపలికి వెళ్ళకూడదని, అడవి లోపలికి టపాసులు తీసుకెళ్లరాదని, సూచించారు. శివాలయాలకు వెళ్ళేటప్పుడు అధికారిక రహదారులను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. గుండ్లకోన శివాలయానికి వెళ్లే భక్తులకు సూచనలిస్తూ. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా నలుగురిని మాత్రమే శివుడి ప్రతిమను తీసుకెళ్లేందుకు అనుమతించబడుతుందని తెలిపారు.ఈ పాత్రికేయ సమావేశంలో డిఆర్ఓ మధుసూదనరావు పాల్గొన్నారు.

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి:

ఓబులవారిపల్లె మండలం, గుండాలకోన వద్ద ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు మృతి చెందడంపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మహా శివరాత్రి సందర్భంగా శివాలయాలకు వెళ్తున్న భక్తులపై మంగళవారం గుండాలకోన వద్ద ఏనుగులు దాడి చేశాయి.ఈ ఘటనలో ముగ్గురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వైద్యాధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

గాయపడిన వారి పరిస్థితిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వైద్యులకు ఫోన్ చేసి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఫారెస్ట్ అధికారులను కోరారు.

ఏనుగుల దాడి గురించి వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ శ్రీధర్

## మహాశివరాత్రి సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివదీక్ష శిబిరముల వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం బుధవారం రోజు ఉదయం శ్రీశైలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్.యమ్.స్వరూప గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . సుమారు 100 మందికి పైగా కాలినడకన వచ్చిన భక్తులకు ఆయుర్వేద వైద్యం ఉచితంగా అందించడం జరిగింది.

## జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్నటువంటి ఎస్ ఎన్ ఇర్ఫాన్ మరియు మునవర్ భాష జాతీయ ఉపకార వేతన పరీక్ష ఎన్ ఎం ఎం ఎస్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఐడికే శాస్త్రి తెలిపారు. ఈ విద్యార్థులు డిసెంబర్ నెలలో జరిగినటువంటి ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షకు హాజరై ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్పుకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఐ డి కె శాస్త్రి మరియు సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, శ్రీనివాసులు, పిడి దాదా పీర్ ఉపాధ్యాయ తర సిబ్బంది బసవరాజు, మల్లికార్జున, మహేంద్ర తదితరులు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ స్కాలర్షిప్ కు విద్యార్థులు సాధించడానికి కృషి చేసినటువంటి సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు గారిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయేతర బృందం అభినందించడం జరిగింది.

## ఆధ్యాత్మిక విద్యా బోధన ఉచితంగా రాదు...ప్రభుత్వ కాజి జాఫర్ సాదిక్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఇహ పర లోకాలలో సాఫల్యం పొందేందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీ మణులు ఆధ్యాత్మిక విద్యా కలిగి ఉండాలని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఖాజి మహమ్మద్ జాఫర్ సాదిక్ పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ రామలింగ రెడ్డి ఫంక్షన్ హాల్ లో హదియా ఇంటర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ వారి అధ్వర్యంలో జిల్లా స్థాయి ఇస్లామిక్ ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఖురాన్ సూక్తులు,ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై కీర్తనలు తదితర అంశాలపై జిల్లా స్థాయిలోని 12 మండలాలకు చెందిన ఇస్లామిక్ విద్యార్థిని విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజి మహమ్మద్ జాఫర్ సాదిక్, పుంగనూరు దారుల్ హుదా ప్రిన్సిపాల్ మౌలానా శర్ఫుద్దిన్,20వ వార్డు కౌన్సిలర్ హుసేన్ భాష,ఆపుస్మ ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షుడు టి.అమిర్ భాష లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక విద్యా ఉచితంగా రాదని పరలోకంలో ఉన్నత స్థానం పొందేలా బోధించే ఇస్లామిక్ ధార్మిక పండితులు(హాఫిజ్ , ఆలిం )లకు వేతనాలు సరిపడ చెల్లించి ఇస్లామిక్ విద్యను పొందాలని సూచించారు. అనంతరం పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ట్రోఫీలు అందజేశారు. అలాగే ప్రముఖ సామాజిక కార్యకర్త జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బిరువాల భాష మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న హదియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ వారు నిర్వహిస్తున్న ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాల వల్ల ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇస్లామియా విద్యతోపాటు ఇస్లామిక్ సాంప్రదాయాలు పద్ధతులు నేర్చుకొని సమాజానికి ఉన్నతమైన పౌరులను అందజేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా లోని పలువురు ఇస్లామిక్ ధార్మిక పండితులు మౌలానా ఇర్షాద్ అహ్మద్, హాఫీస్ సద్దాం హుస్సేన్, హాఫీస్ ఉస్మాన్ భాష, హాఫీస్ కందుకూరు సాదిక్ తదితర ఆలింలు, హాఫీజ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి.



**ఉదయం న్యూస్**

భాగవతంలో పోతన పరమ భక్తితో 'కరాన త్రిశూలము, ఉరాన ఎముకల పేరూ, శిరాన నెలవంకా ధరించిన పరమ శివుడికి శిరస్సు వంచి నమస్కరించాడు. నిర్గుణ నిరాకార, పరబ్రహ్మ స్వరూపమైన తనను 'ఓం నమఃశివాయ' అని భక్తితో స్మరిస్తే జీవికి ముక్తి మార్గాన్ని ప్రసాదించే బోళా శంకరుడాయన. వేదాలు, శ్రుతి, స్మృతులు, పురాణాలను ప్రప్రథమంగా శివుడే బ్రహ్మకు తెలిపాడని ప్రవచనకారులు చెబుతారు. మహాభారతం శాంతిపర్వంలో 'అష్టాదశ పురాణాల దశభిః కథ్యతేశివః' అని పేర్కొంది. శతాధిక గ్రంథకర్త అయిన అప్పయ్య దీక్షితులవారు '... అతిచ పశుపతి స్సర్వ దేవ ప్రకృష్టః' శివుడే సర్వ దేవ ప్రకృష్టుడని నిష్కర్షగా చెప్పారు.శివభక్తి విశేషం ఎటువంటిదనే సందేహమున్న వారు నాలుగు ప్రశ్నలు వేసుకోవాలి. నేనెవరిని? ఎక్కడి నుంచి వచ్చాను? ఇక్కడ నా కర్తవ్యం ఏంటి? శరీర పతనానంతరం నా ప్రయాణం ఎక్క డికి? అన్నిటికీ సమాధానం ఒక్కటే- 'శివుడు'". సర్వం శివాత్మకం. అనేకానేక సమస్యలు మనిషికెదు రైనా, ఎన్ని దేవుళ్లను ప్రార్థించినా ముక్తి కొరకు అవి భాజ్యమైన అర్ధనారీశ్వర తత్వాన్ని ఆశ్రయిం చాల్సిందే. కామ దహనుడైన శివుడు పరమ వైరాగ్య సంపన్నుడు. జ్ఞానాశ్రయుడు, సేవలు, భోగాలు, ఆడంబరాలు, వైభోగాలు అనవసరం ఆయనకు. చెంబుడు నీరు, పిడికెడు మారేడు దళాలు, అనంత మైన అచంచలమైన భక్తి విశ్వాసాలు చాలు... మోక్ష మిస్తాడు.శివా... అంటే పిలిచావా అని ప్రత్యక్షమ వుతాడు. ఏనుగు, పాము, సాలీడు వంటి ప్రాణులకే కాదు... గుణనిధి, తిన్నడు వంటివారికి తన సాన్నిధ్యం కల్పించిన జంగమయ్య, మహా విష్ణువు సైతం తానెత్తిన అన్ని అవతారాలలో లింగార్చన తప్పనిసరిగా నెరవేర్చినట్టు గ్రంథాల్లో స్పష్టంగా ఉంది. శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదనే లోకోక్తి తెలిసిందే. సంహా రకర్త రుద్రుడు. కంటికి కనిపించని కాల స్వరూపుడు. శివుడు లింగరూపాన పూజలందు కోవడానికి కారణమేంటని రుషులు సూతుణ్ని ప్రశ్నించారు. అందుకాయన శివుడొక్కడే పరబ్రహ్మ స్వరూపుడు. నిష్కకుడు, నిరాకారుడు, సాకారుడు. కనుకనే రుద్రుడు లింగాకా రాన, మూర్తి రూపంలో కూడా పూజలందుకుంటున్నాడని సమాధానమిచ్చాడు. పూర్వం బ్రహ్మ, విష్ణువులు పరస్పరాధిక్యత కోసం కలహించుకోగా వారి మధ్య స్తంభ రూపంలో ప్రత్యక్షమై వారికి గర్వభంగం చేసిన కథనం శివపురాణంలో ఉంది. శివుడు వివరించిన అయిదు జగత్కార్యాలున్నాయి.

## ఆధ్యాత్మిక విద్యా బోధన ఉచితంగా రాదు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ప్రభుత్వ కాజి జాఫర్ సాదిక్ ఇహ పర లోకాలలో సాఫల్యం పొందేందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీ మణులు ఆధ్యాత్మిక విద్యా కలిగి ఉండాలని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఖాజి మహమ్మద్ జాఫర్ సాదిక్ పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ రామలింగ రెడ్డి ఫంక్షన్ హాల్ లో హదియా ఇంటర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ వారి అధ్వర్యంలో జిల్లా స్థాయి ఇస్లామిక్ ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఖురాన్ సూక్తులు,ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై కీర్తనలు తదితర అంశాలపై జిల్లా స్థాయిలోని 12 మండలాలకు చెందిన ఇస్లామిక్ విద్యార్థిని విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజి మహమ్మద్ జాఫర్ సాదిక్, పుంగనూరు దారుల్ హుదా ప్రిన్సిపాల్ మౌలానా శర్ఫుద్దిన్,20వ వార్డు కౌన్సిలర్ హుసేన్ భాష,ఆపుస్మ ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షుడు టి.అమిర్ భాష లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక విద్యా ఉచితంగా రాదని పరలోకంలో ఉన్నత స్థానం పొందేలా బోధించే ఇస్లామిక్ ధార్మిక పండితులు(హాఫిజ్ , ఆలిం )లకు వేతనాలు సరిపడ చెల్లించి ఇస్లామిక్ విద్యను పొందాలని సూచించారు. అనంతరం పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ట్రోఫీలు అందజేశారు. అలాగే ప్రముఖ సామాజిక కార్యకర్త జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బిరువాల భాష మాట్లాడుతూ ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న హదియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ వారు నిర్వహిస్తున్న ఇస్లామిక్ ధార్మిక కార్యక్రమాల వల్ల ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇస్లామియా విద్యతోపాటు ఇస్లామిక్ సాంప్రదాయాలు పద్ధతులు నేర్చుకొని సమాజానికి ఉన్నతమైన పౌరులను అందజేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా లోని పలువురు ఇస్లామిక్ ధార్మిక పండితులు మౌలానా ఇర్షాద్ అహ్మద్, హాఫీస్ సద్దాం హుస్సేన్, హాఫీస్ ఉస్మాన్ భాష, హాఫీస్ కందుకూరు సాదిక్ తదితర ఆలింలు, హాఫీజ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో విశేష పూజలు.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని పవిత్ర వకుళా నది తీరంలో వెలసిన శ్రీశ్రీశ్రీ నంద్యాల పకీరప్ప తాతయ్య ఆలయ ఆవరణలో కొలువైన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విశేష పూజలు , రుద్రాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ప్యాపిలి శ్రీధర్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ అక్షింతల రఘునాథ శర్మ, అక్షింతల ప్రశాంత్ శర్మ, గడియారం మంజునాథ శర్మ తదితరులు పాల్గొని శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ పార్వతీ దేవి అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అష్టోత్తర పూజలు, కుంకుమార్చన నవగ్రహ సమిధలతో హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజలలో పాల్గొన్న భక్తులకు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## నేడు బోడబండ పుణ్యక్షేత్రం నందు అన్నదాన కార్యక్రమం

### ఆంజనేయులు తాతకు కేజీ వెండి గొడుగులను అందజేసిన మదనంతపురం శ్రీరాములు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బోడబండ పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ పక్కిరప్ప గురు స్వాములు,శ్రీ ఎల్లప్ప గురు స్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి మహాశివరాత్రి ఉత్సవ వేడుకలను నిర్వాహకులు మరియు గ్రామ ప్రజలు వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం గంగ స్నానం అనంతరం మదనంతపురం శ్రీరాములు దంపతుల గార్లచే బోడబండ పుణ్యక్షేత్రానికి విచ్చేసిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదనంతపురం శ్రీరాములు తెలియజేశారు.ఎన్నో సంవత్సరాలుగా బోడబండ పుణ్యక్షేత్రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. శివరాత్రి పర్వదినాన శ్రీ ఆంజనేయులు తాతకు కేజీ వెండి గొడుగులను ఆలయ ధర్మకర్త అప్పా వేణు మరియు ఆలయ నిర్వాహకులకు మదనంతపురం శ్రీరాములు అందజేశారు.అనంతరం సాయంత్రమై ఐదు గంటలకు అశేష జనవాహిని మధ్య శ్రీ పక్కిరప్ప గురు స్వాములు,శ్రీ ఎల్లప్ప గురు స్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి రథోత్సవ వేడుకలను నిర్వహిస్తారని వారు తెలియజేశారు.



## ప్రధాన రహదారిపై కొమ్మ్ము విరిగిపడిన స్పందించిన అధికారులు..........

**సిపిఎం కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

బుధవారం:- సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు బి వీరారెడ్డి మాట్లాడుతూ ఆదోని మండలం కడి తోట గణేకల్లు గ్రామాల మధ్యన ప్రధాన రహదారిపై వేపచెట్టు కొమ్ము విరిగిపడిపోయిన అధికారుల స్పందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగింది. ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వాహనాలు అతివేగంగా రాకపోకలు జరుగు తుంటాయి ఈ రహదారిపై గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి ,ఆ విషయం మనకు అందరికీ తెలిసినదే కాబట్టి ఇలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది ఈ రహదారిపై ఈరోజు ఉదయం ఒక ప్రమాదం జరిగింది, ఇలాంటి

ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన అధికారులే ఈ విధంగా ఉంటే ఇలాంటి సందర్భంలో ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం అధికారులు బాధ్యత వహిస్తారా,కాబట్టి ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే సరి చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము.

## కూటమి ప్రభుత్వ కార్యకర్తలకు భూమా కాటంరెడ్డి అభిమానులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నాయకులకు కూటమి ప్రభుత్వ కార్యకర్తలకు భూమా కాటంరెడ్డి అభిమానులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ సిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమశివుని యొక్క ఆశీస్సులు దీవెనలు ప్రజలపై నిత్యం ఉండి సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా బోయలకుంట్ల గ్రామంలో శ్రీ రామేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఈరోజు మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి విశేష పూజలు రేపు రామేశ్వరాలయంలో శివ కళ్యాణ మహోత్సవం జరుగును రేపు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగును అదేవిధంగా కళ్యాణ అనంతరం రేపు సాయంత్రం స్వామివారు ఉత్సవ పల్లకిపై గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు ఈ కార్యక్రమాలన్నిటిని శ్రీకాంత్ రెడ్డి గారి అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ఈ యొక్క ఉత్సవ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చెరుకూరి రవికుమార్ నాయుడు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ టీడీపీ యువనాయకులు చెరుకూరి. రవి కుమార్ నాయుడు సచివాలయంలో మంత్రి నారా లోకేష్ని ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గంలో కార్యకర్తల పరిస్థితిని నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళారు. అలానే బద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా చాల చోట్ల ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, డిగ్రీ కళాశాల శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి త్వరితగతిన నిధులు కేటాయించి, కొత్త భవనాలు మంజారు చెయ్యాలని లోకేష్కి వినతి పత్రం సమర్పించారు. లోకేష్ గారు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే వీటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం పట్ల చెరుకూరి. రవి కుమార్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# జీవక్రియలకు ఎంతో అవసరం.

ఉదయం న్యూస్

నీరు మనకు ప్రాణాధారం. ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. జీవక్రియలకు ఎంతో అవసరం. మన ఆరోగ్యం బాగుండాలంటే తగినంత నీరు తాగాల్సిందే. అయితే, రోజు మొత్తంలో ఎంత నీరు తాగాలనే విషయంలో చాలామంది మదిలో ప్రశ్నలు మెదులుతుంటాయి. తక్కువ నీరు తాగడం అనారోగ్యానికి దారితీసినట్లే.. ఓవర్ హైడ్రేషన్ కూడా సమస్యాత్మకమే. ఈ నేపథ్యంలో నీరు తాగడం మోతాదులోనే ఉండాలంటున్నారు వైద్య నిపుణులు.బిలి అమెరికాకు చెందిన 'నేషనల్ అకాడమిక్స్' సంస్థ ప్రకారం.. పురుషులకు రోజుకు సగటున 3.7 లీటర్లు, మహిళలకు 2.7 లీటర్ల నీరు అవసరం. ఆహారం, ఇతర పానీయాల నుంచి అందే నీటిశాతం ఇందులో భాగమే. అయితే, ఈ లెక్కలు అన్నివేళలా, అందరికీ ఒకేలా వర్తించాలనేది లేదు. కొన్ని అంశాలు ఇందులో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. అవేంటో పరిశీలిస్తే..

**శారీరక శ్రమ :**
ఎంత ఎక్కువ శారీరక శ్రమ చేస్తే.. శరీరం నుంచి అదే రీతిలో చెమట రూపంలో నీళ్లు వెళ్లిపోతాయి. దీంతో దానికి తగినట్లు నీరు తీసుకోవాల్సి ఉంటుంది.

**వాతావరణం :**
అధిక ఉష్ణోగ్రతల పరిస్థితుల్లో ఎక్కువ చెమట పడుతుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది.



**ఆహార శైలి :**
ఉప్పు, ప్రొటీన్లు అధికంగా ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే.. శరీరానికి మరింత నీటి అవసరం ఏర్పడుతుంది.

**ఆరోగ్యం- ఔషధాలు :**
జ్వరం, డయేరియా, మధుమేహం వంటి పరిస్థితుల్లో నీటి అవసరాలు పెరుగుతాయి. కొన్ని రకాల మందులు కూడా హైడ్రేషన్ స్థాయులను ప్రభావితం చేస్తాయి.

**శరీరం - వయసు :**
పిల్లలు, పెద్దలు, గర్భిణులు, బాలింతలు, భారీ కాయం కలిగినవారు.. ఇలా ఒక్కొక్కరికి ఒక్కోవిధంగా నీటి అవసరాలు ఉంటాయి.లి

**ఆల్కహాల్- కెఫిన్ :బిలి**
వీటి కారణంగా డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది. దీంతో నీళ్లు ఎక్కువగా తాగాల్సి ఉంటుంది.

**మోతాదు మించితే ముప్పే..**
కొంతమంది మోతాదుకు మించి నీళ్లు తాగుతుంటారు. దీంతో కిడ్నీలపై అధిక ఒత్తిడి పడుతుంది. మూత్రపిండాల వ్యాధులు వంటివి ఉన్నవారిలో సరైన మోతాదులో నీళ్లు, విషతుల్యాలు బయటికి వెళ్లకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.
ఊపిరితిత్తుల్లో నీళ్లు చేరడం, రక్తపోటులో హెచ్చుతగ్గులు వంటి అనారోగ్యాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. రక్తంలో సోడియం లెవల్స్ ప్రభావితమయ్యే అవకాశం ఉంటుంది. ఈ సమస్య / హైపో నేట్రేమియా) తీవ్రమైన పరిస్థితుల్లో వికారం, వాంతులు, మూర్ఛ వంటివాటితోపాటు కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకంగా పరిణమించే ప్రమాదమూ లేకపోలేదని పేర్కొంటున్నారు. శరీరంలో నీటి స్థాయులు పెరిగాయన్న విషయం కొన్ని లక్షణాల ద్వారా తెలుసుకోవచ్చంటున్నారు నిపుణులు. తలనొప్పి, కడుపు నొప్పి, కండరాల బలహీనత, వికారం, వాంతులు, నీరసం, అలసట, పదే పదే మూత్రానికి వెళ్లాల్సి రావడం వంటివి
కనిపిస్తాయంటున్నారు. వీటిలో కొన్ని లక్షణాలు శరీరంలో నీటి స్థాయులు తగ్గినప్పుడు రోజూ నిర్ణీత మొత్తంలోనే నీళ్లు
తాగాలనే నియమం పెట్టుకునే బదులు.. ఈ విషయంలో శరీరం ఇచ్చే కొన్ని సూచనలు లెక్కలోకి తీసుకోవాలట. దాహం, మూత్రం రంగు, జీర్ణక్రియ వంటివి పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా.. ఒకేసారి ఎక్కువ మొత్తంలో నీరు తాగేయకుండా.. తరచూ కొద్దికొద్దిగా తాగడమే ఉత్తమం.

## జనసేన పార్టీ సమన్వయకర్తతో భేటీ అయిన ఆళ్లగడ్డ నాయకులు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు బాబు హుస్సేన్ ఆధ్వర్యంలో మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన ఆవిర్భావ వేడుకలకు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త గా నియమించబడిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు గుంటూరు పార్లమెంటు ఇన్చార్జి నయబ్ కమల్ తో బుధవారం నాడు మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండలం జనసేన నాయకులు దూదేకుల బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బద్వేలు నియోజకవర్గంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**శివాలయాలకు భారీగా తరలివచ్చిన భక్తులు**
**భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**
**సర్వాంగ సుందరంగా అలంకరించిన శివాలయాలు**

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో మహాశివరాత్రి వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి శివాలయాలకు ఒకరోజు ముందుగానే భక్తులు కుటుంబాలతో సహా భారీగా తరలి వెళ్లారు శివాలయాలు సర్వాంగ సుందరంగా అలంకరించారు వేలాదిమంది భక్తులు శివాలయాలకు వస్తారని ముందుగానే ఆలయాల నిర్వాకులు దేవాదాయ శాఖ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు బద్వేలు ఆర్టిసి డిపో వారు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు
అంతేగాక చాలామంది భక్తులు సొంత వాహనాలు ఏర్పాటు చేసుకుని శివ క్షేత్రాలకు వెళ్లడం జరిగింది శివరాత్రి సందర్భంగా శివాలయాలను నిర్వాహకులు దేవాదాయ శాఖ అధికారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు బద్వేల్ పట్టణంలోని నాగుల చెరువు శివాలయం రూపారం పేట శివాలయం చెన్నంపల్లి సమీపంలోని శివాలయం వనంపుల గ్రామంలో వెలసిన వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు బి కోడూరు మండలం మేక వారి పల్లి గ్రామంలో వెలసిన శివాలయం గోపవరం మండలం మన్యంకొండ స్వామి ఆలయం లంక మల్ల అభయారణ్యంలో వెలిసిన వందల సంవత్సరాల నాటి లంక మల్లేశ్వర స్వామి శివాలయం భక్తులతో కిట కిట లాడబోతుంది బద్వేల్ కు కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంక మల్లేశ్వర స్వామి ఆలయం త్రేతా యుగములో స్వయంగా శ్రీరామచంద్రుడు కట్టించినట్లు చరిత్ర కార్లు చెబుతారు ప్రకృతి సంపదతో కూడిన ఈ అరణ్యం ప్రపంచంలోనే ఎంతో అరుదైన ఎర్రచందనం చెట్లకు ప్రసిద్ధి
ఈ ఆలయానికి పెళ్లెందుకు మహాశివరాత్రి పర్వదినలో మాత్రమే బద్వేలు ఆర్టీసీ డిపో వారు ప్రత్యేకంగా భక్తుల కోసం బస్సులు ప్రవేశ పెట్టారు శివరాత్రి పర్వదినాల్లో పలువురు రాజకీయ నాయకులు అధికారులు శివాలయాలు సందర్శించారు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం శివ పార్వతుల కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిపించారు కళ్యాణ మహోత్సవా లో వందలాదిమంది భక్తులు కుటుంబాలతో సహా పాల్గొన్నారు భక్తులు మహాశివరాత్రి పర్వదినం రోజున శివాలయాల్లో జాగరణ చేశారు అలాగే అన్ని శివాలయాల్లో అన్న ప్రసాదాలు చేశారు ఆలయాల వద్ద హరికథలు బుర్రకథలు వీరబ్రహ్మేంద్రస్వామి నాటకాలు వేసి భక్తులకు రంజింప చేశారు ఏది ఏమైనా బుధవారం జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలు ప్రత్యేక శోభను తీసుకువస్తాయి

## దేవనకొండ మండలం కేంద్రంలో మట్టి మాఫియా దందా.....నీ అవ్వతగ్గేదేలే....?

**రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో మట్టి తవ్వకాలు.... జరుగుతున్నాయా..?**

**మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో..... నిర్లక్ష్యమేంటి....?**






ఉదయం న్యూస్: దేవనకొండ ఫిబ్రవరి 26

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని.... అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్నా....మామూళ్ల మత్తులో అధికారులు..... ఉన్నారని విమర్శలు వెల్లువెత్తుతున్న.... చర్యలు తీసుకోవడంలో.... రెవెన్యూ అధికారులు..... నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి.సంబంధిత శాఖ నుంచి అనుమతి పొందకుండా.....కొండలు గుట్టలు... కొండంత తవ్వకాలు....జరుపుతున్న చూసీచూడనట్లుగ.... వ్యవహరిస్తున్న అధికారులు,.....ప్రజాప్రతినిధుల తీరు పట్ల.....సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
దేవనకొండ మండల కేంద్రంలో ఉన్న కొండలు గుట్టలు .... లక్షల టన్నుల మట్టిని....ప్లాట్ లకు వివిధ కార్యకలాపాలకు.....మట్టిని తరలిస్తున్నారు.
వ్యవసాయ పొలాల్లో చెరువు మట్టి ని..... గుట్టలుగా నింపినా అధికారుల కళ్ళకు మాత్రం...... కానరావడం లేదు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి 10 గంటల సమయం వరకు మట్టి మాఫియా దందా చేస్తున్న.....స్థానిక రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.దేవనకొండ గేద్దరల్ల....ధోరణం నందు 20 కి పైగా..... మట్టి ట్రాక్టర్లను..... ముడుపులు తీసుకుని..... ట్రాక్టర్లను వదిలేసారనే ఆరోపణలు ప్రజలలో గట్టిగా వినిపిస్తున్నాయి.ఈ రెండు రోజులలోనే రోజూ 20 లేదా 30 ట్రాక్టర్ల లో.....ఇప్పటికే కొన్ని లక్షల టన్నుల కు పైగా.....మట్టి ని తరలించారని... స్థానికులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. కొండలు గుట్టలు లో మట్టి పారదర్శకంగా ఉండాలని జిల్లా అధికారులు సూచించిన......మార్గదర్శకాలను తుంగలోతొక్కి.. ..మట్టి మాఫియా అక్రమంగా...... మట్టిని తరలిస్తున్నారు. ఓవర్ లోడ్ తో పాటు రాత్రిపూట మట్టిని తరలిస్తున్నా..... మైనింగ్ ఇరిగేషన్ అధికారులు....రవాణా శాఖ సైతం.....చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. చర్యలు తీసుకోవాల్సిన వారితో చూసీచూడనట్లుగా..... వ్యవహరిస్తుండటం.... ఎంతమేర మామూలు ముట్టాయో.... తెలిపేందుకు ఇదే నిదర్శనం.పొలాల్లో గుట్టలు గుట్టలుగా మట్టి నిల్వ ఉంచినా...
...చర్యలు తీసుకోవడంలో మాత్రం..... అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.
మట్టి అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి.....మట్టి మాఫియా ఆగడాలను..... నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
లేకపోతే....రెవెన్యూ.... మరియు విజిలెన్స్..... చట్టాలన్నీ..... మట్టి మాఫియాకు....చుట్టాలేమో.... అనే అనుమానాలు .... నిజం అనడంలో సందేహం లేకపోలేదు...!

## ఉపాధ్యాయ..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 200 పోలీస్ అధికారులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు సిబ్బంది కృషి చేయలిఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది కృషి చేయలని ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు,సిబ్బందికి ఎస్పి సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 41 పోలింగ్ కేంద్రాలో 23,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేల పోలింగ్ పక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ కేంద్రాల వద్ద విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాలోని పోలీస్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 బిఎన్ ఎస్ ఎస్, ఆక్ట్ 144 సెక్షన్, అమలులో ఉంటుందని, 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని,ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన,గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి గారు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంది.ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు ప్రదర్శించవద్దు.మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదు, పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదుమొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేద్రంలలోకి అనుమతి లేదు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాద్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

## పట్టభద్రుల ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




15 జిల్లాలలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు కరీంనగర్లో 103కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి 15 జిల్లాల బ్యాలెట్ బాక్స్ లో స్వీకరణకు సర్వం సిద్ధం. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల నేడు జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు.
ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అన్ని జిల్లాలలో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వివరించారు. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు గ్రాడ్యుయేట్స్, టీచర్స్, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో

కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు.
మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరుగుతుందని, ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. హుజరాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు.
కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో ఉన్నారని తెలిపారు. జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.
ఈ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.
ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.



## పొట్లపల్లి లో స్వయం భూ రాజ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

భక్తులకు అందుతున్న సౌకర్యాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వర త్వరగా క్యు లైన్ లలో ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులకు సూచన.
భక్తులతో ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ చెపించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.
పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి హుస్నాబాద్ ప్రాంత వాళ్ళే కాదు ఇతర జిల్లాల వాళ్ళు కూడా కొంగు బంగారం పెద్ద ఎత్తున ప్రతి సోమవారం స్వామి వారిని దర్శించుకుంటారు. మహా శివరాత్రి ఉదయం నుండే అభిషేకాలు జాగరణ లతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.మహా శివరాత్రి సందర్భంగా అధికారులు ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.భవిష్యత్ లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తం
20 సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రి కి దర్శించుకుంటున్న
ఈసారి ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయ పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయడం జరిగింది.భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాంఈ ప్రాంతం అంత ప్రాజెక్టు లు పూర్తి అయినా మంచి పంటలతో సుభిక్షంగా ఉండలని అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండలని ఆ రాజ రాజేశ్వర స్వామిని వేడుకుంటున్నా.

## సిద్దిపేట వెంకన్న స్వర్ణోత్సవ వైభవం వెల్లి విరియాలి:మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలకు చిన్న జీయర్ స్వామి కి ఆహ్వానం
సమన్వయం తో ఉత్సవాలను నిర్వహించాలి.స్వర్ణోత్సవ వేడుకలకు లక్ష రూపాయల విరాళం ప్రకటించిన హరీష్ రావు.సిద్దిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 50 ఏళ్లు పూర్తయితున్న సందర్భంగా స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహించాలాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ ఆలయం ఎంతో ప్రాచస్త్యం కలిగిఉందని అంతే గౌరవం ఉండేల బ్రహ్మోత్సవాలు నిర్వహించాలాన్నారు.. 1971 లో పెద్ద జీయర్ స్వామి వారి కరకములచే ప్రతిష్ట జరిగిందని, అదేవిదంగా 1991లో చిన్న జీయర్ స్వామి స్వహస్తాలచే ఆలయ గోపుర ప్రతిష్ట కార్యక్రమం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా అర్ధశాతబ్దపు ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారిచె జరగడం మన అదృష్టం ఇందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలు ఘనంగా అగంగరంగా వైభవం గా నిర్వహించాలని చెప్పారు అందుకు అందరు సమన్వయం తో రాజకీయాలకు అతీతంగా జరిపించాలన్నారు. నాడు ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అయిన కొమ్మ వెంకటేశం, జిల్లా వెంకటేశం, సోహన్ లాల్, పబ్బ చంద్రయ్య ఉన్నారు వారి కుటుంబాలను, అదేవిదంగా 50 ఏళ్ల పాటు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరిని సన్మానం చేసుకోవాలన్నారు. 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం అయి బాధ్యత లు తీసుకోని చేయాలని చెప్పారు. చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ మే 21 వ తేదీన కళ్యానోత్సవమ్, 22 వ తేదీన మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు ఈ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఇలా అందరూ ముందుకు వచ్చి బృహత్కార్యం లో పాలు పంచుకోవాలన్నారు.

# ఫైనాన్స్‌లో కారు కొంటున్నారా?




మీరు బ్యాంకు లోన్ తీసుకుని లేదా ఇతర ప్రైవేట్ ఫైనాన్స్‌లో కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? అయితే, మీకో హెచ్చరిక. కారు కొనేటప్పుడు బాగానే ఉన్నా తర్వాత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కారు ఆన్-రోడ్ ధర ఆధారంగా బడ్జెట్ రూపొందించుకోవాలని నిపుణుల సలహా. అందుకు 20/4/10 రూల్ పాటించాలంటున్నారు. ఈ రూల్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం. ప్రస్తుతం రోజుల్లో ప్రతి ఒక్కరు సొంత కారు ఉండాలని కలలుగంటున్నారు. ఒకప్పుడు కారు అంటే లగ్జరీగా భావించేవారు. కానీ ఇప్పుడు అది ఒక అవసరంగా మారిపోయింది. దీంతో తమకంటూ ఓ చిన్న కారైన ఉండాలని భావిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. కారు కొనుగోలు అంత సులభమేమీ కాదని చెప్పవచ్చు. కానీ, బ్యాంకులు, ఇతర ఫైనాన్షియల్ సంస్థలు వాహన రుణాలు అందిస్తున్నాయి. తక్కువ వడ్డీకే లోన్ లభిస్తున్న కారణంతో చాలా మంది ఎలాంటి ఆలోచన లేకుండా కారును ఇంటికి తెచ్చుకుంటున్నారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా ఇలా చేయడం ద్వారా ముందు ముందు ఇబ్బందులు పడాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కారు, ఈఎంఐలు కట్టలేక బ్యాంక్ వేలం వేసే పరిస్థితులు వస్తాయని చెబుతున్నారు. కారు కొనేముందు మన బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు చేయడం మంచిది. కారు అనేది డిప్రిసియేషన్ ఎసెట్. కాలగడుస్తున్న కొద్దీ దాని విలువ తగ్గిపోతుంది. అందువల్ల భారం కాదు, ఖర్చును భరించగంల అనుకున్నప్పుడే కారు కొనాలి. అందుకు 20/4/10 రూల్ పాటించాలని సూచిస్తున్నారు. బ్యాంకులో లోన్ తీసుకుని కారు కొనుగోలు చేసే వారు బడ్జెట్‌ను నిర్ణయించేందుకు కొన్ని రూల్స్ సహాయాపడతాయి. అందులో ముఖ్యమైనది 20/4/10 థంబ్ రూల్. ఈ నియమం ప్రకారం.. కారు ఆన్ రోడ్ ధరలో 20 శాతం డౌన్‌పేమెంట్‌గా మీ పొదుపు నుంచి చెల్లించగలగాలి. రుణం మొత్తం టెన్యూర్ గరిష్ఠంగా 4 ఏళ్లలోపు ఉండాలి. తిరిగి చెల్లింపుల కోసం ఎంచుకునే ఈఎంఐ మీ నెలవారీ ఆదాయంలో 10 శాతానికి మించకూడదు. ఈ విధంగా మీరు మీ బడ్జెట్‌ను నిర్ణయించుకున్నట్లయితే ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

ఉదాహరణకు.. మీ శాలరీ నెలకు రూ.1 లక్ష అనుకుందాం. అంటే వార్షిక ఆదాయం రూ.12 లక్షలు అవుతుంది. మీరు కొత్త కారు కోనుగోలు చేయాలనుకున్నప్పుడు ఓ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. కారు ఆన్ రోడ్ ధర రూ. 6 లక్షల లోపు ఉండాలి. థంబ్ రూల్ ప్రకారం.. కారు కొనుగోలు విలువలో 20 శాతం అంటే రూ.1.2 లక్షలను డౌన్ పేమెంట్‌గా చెల్లించాలి. మిగిలిన రూ.4.8 లక్షలు లోన్ తీసుకోవచ్చు. నెలవారీ ఈఎంఐ దాదాపు రూ.10 వేలు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా బ్యాంకులు 7.5 శాతం నుంచి 8 శాతం వడ్డీతో కారు లోన్ ఆఫర్ చేస్తున్నాయి. కాబట్టి 4 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుంటే సరిపోతుంది. రూ.4.8 లక్షల లోన్‌ని 8 శాతం వడ్డీ రేటుతో 4 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే మీరు చెల్లించాల్సిన ఈఎంఐ రూ.11,718 అవుతుంది.

# ఇక సేమ్‌డే సెటిల్మెంట్.. ఎప్పటి నుంచంటే?

స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న వారికి అదిరే శుభవార్త అందించింది రెగ్యులేటరీ సంస్థ సెబీ. షేర్ల క్రయవిక్రయాలకు సంబంధించి అదే రోజున సెటిల్మెంట్ చేయనున్నట్లు తెలిపింది. ఈ సదుపాయం అందుబాటులోకి ఎప్పటి లోపు తీసుకొస్తామనే విషయంపై సెబీ ఛైర్‌పర్సన్ తాజాగా వెల్లడించారు. ఆ వివరాలు తెలుసుకుందాం. ఒకప్పుడు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయడం ఎంతో క్లిష్టమైన ప్రక్రియగా ఉండేది. కానీ, ఇప్పుడు చాలా సులభంగా మారిపోయింది. దీంతో లక్షల మంది నిత్యం ట్రేడింగ్ చేస్తున్నారు. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సౌలభ్యం కోసం స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కొత్త కొత్త సౌకర్యాలను అమలుతోకి తీసుకొస్తోంది. ఇన్వెస్టర్ల రక్షణతో పాటు వారికి మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అనేక కీలక మార్పులు చేపడుతోంది. షేర్ల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన సెటిల్మెంట్ సమయాన్ని మరింత తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. లావాదేవీలు జరిగిన రోజునే సెటిల్మెంట్ పూర్తయ్యే సమయం దగ్గరలోనే ఉందని పేర్కొంది. షేర్లు కొనుగోలు చేసే వారికి ఇది శుభవార్త అని చెప్పవచ్చు.



మార్చి 2024 నాటికి దేశీయ స్టాక్ మార్కెట్లలో నిర్వహించే ట్రేడ్‌లను అదే రోజు సెటిల్‌మెంట్ పూర్తి చేసేందుకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించినట్లు సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్ వెల్లడించారు. శనివారం జరిగిన సెబీ బోర్డు సమావేశం తర్వాత ముంబైలో విలేకరులతో మాట్లాడారు మాధబీ పూరీ బచ్. ట్రేడింగ్ జరిగిన రోజునే సెటిల్మెంట్ పూర్తి చేసేందుకు మార్కెట్ మౌలిక సదుపాయాలు, బ్రోకరేజీలకు అధునాత సాంకేతికత అవసరమని అభిప్రాయపడ్డారు. దీని తర్వాత సెబీ తక్షణ సెటిల్మెంట్ వైపు అడుగులు వేస్తుందని చెప్పారు. ' స్టాక్ మార్కెట్లలో ఉన్న వారు ప్రస్తుతం ప్రారంభించాలని.. ఆ తర్వాత తక్షణ సెటిల్మెంట్ వైపు వెళ్లాలని సూచిస్తున్నారు. అయితే తక్షణ సెటిల్మెంట్ అందుబాటులోకి రావటానికి మరో ఏడాది సమయం పడుతుంది. 2025లో పెట్టుబడిదారులు మరింత వేగవంతమైన సెటిల్మెంట్ వ్యవస్థను చూస్తారు.' అని పేర్కొన్నారు సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్. ఈ ఏడాది జనవరి నుంచే ఇండియన్ స్టాక్ మార్కెట్లలో సెటిల్మెంట్ పద్ధతి కి మారింది. అంటే ట్రేడింగ్ జరిగిన మరుసటి రోజునే ట్రాన్సాక్షన్ల సెటిల్మెంట్ పూర్తవుతుంది. సేమ్ డే ఈక్విటీ మార్కెట్ ట్రేడ్‌ల సెటిల్‌మెంట్‌ను అనుమతించే మార్కెట్ రెగ్యులేటర్ ప్రణాళిక ఆఫ్‌షోర్ పెట్టుబడిదారుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో ట్రేడింగ్ ఖర్చు పెరుగుతోంది. ఎందుకంటే అదే రోజులో లావాదేవీలు జరిపి, వ్యాపారాన్ని సెటిల్ చేయడానికి ఒక విదేశీ పెట్టుబడిదారుడు ట్రేడ్‌కు ఒక రోజు ముందర నిధులను భారతీయ రూపాయిలలోకి మార్చవలసి ఉంటుంది.

# టాటాల కంపెనీ షేరు..



దేశంలో టాటా గ్రూప్ కంపెనీలపై ఇన్వెస్టర్లకు ఎంతో నమ్మకం ఉంటుంది. అలాంటి గ్రూప్ నుంచి వచ్చిన ఓ కంపెనీ స్టాక్ మదుపరులకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. రూ.10 వేలను ఏకంగా రూ.1.40 లక్షలు చేసింది. మరి ఆ స్టాక్ వివరాలేంటో తెలుసుకుందాం. దేశీయ స్టాక్ మార్కెట్లలో టాటా గ్రూప్ కంపెనీ షేర్లకు మంచి డిమాండ్ ఉంటుంది. కచ్చితమైన రిటర్న్స్ అందిస్తాయమని ఇన్వెస్టర్లు నమ్ముతుంటారు. అలాంటి టాటా గ్రూప్‌నకు చెందిన టైటాన్ తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. ఇటీవలే ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ. 3 లక్షల కోట్ల మార్క్‌ను దాటింది. గత 10 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ కంపెనీ స్టాక్ భారీగా పెరిగింది. ఆ వివరాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. టాటా గ్రూప్ కంపెనీ టైటాన్ షేర్లు గత 10 ఏళ్ల కాలంలో ఏకంగా 1400 శాతం మేర పెరిగాయి. ఒక పెట్టుబడిదారు ఇందులో 10 ఏళ్ల క్రితం రూ. 10 వేలు పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లియితే.. ఇప్పుడు వాటి విలువ రూ. 1. 40 లక్షలు అవుతుంది. అదే దశాబ్దం క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే రూ. 14 లక్షలు లాభం వస్తుంది. అలాగే గత 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ కంపెనీ షేర్లు కొన్న వారి సంపదను మూడు రెట్లకుపైగా పెంచింది. అయితే గత ఏడాది కాలంలో కాస్త తగ్గినప్పటికీ 30 శాతం రిటర్న్స్ ఇచ్చింది. అయినప్పటికీ నిఫ్టీ బెంచ్‌మార్క్ వృద్ధి 7 శాతాన్ని దాటింది.

టైటాన్ అనేది వివిధ ఉత్పత్తులను అందించే కన్స్యూమర్స్ గూడ్స్ కంపెనీ. భారత్‌లో ఈ కంపెనీ ప్రధానంగా గడియారాలు, జువెలరీ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఎక్కువ మందికి టైటాన్ అంటే వాచ్‌లు గుర్తొస్తుంటాయి. గడియారాలు, నగలతో పాటు ఐకేర్ సెగ్మెంట్స్‌లో సేవలందిస్తోంది. ఈ కంపెనీ ఈపీఎస్ ట్రేయిలింగ్ 12 మంత్ టీటీఎంపై 38 శాతంగా ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీ పీఈ వాల్యూ 88. 6 వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీలో ఉన్న షేర్ హోల్డర్ల ప్యాటర్న్ ప్రకారం.. 52. 9 శాతం ప్రమోటర్ల చేతిలో ఉంది. మిగిలిన 42. 1 శాతం పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద ఉంది. మళ్లీ పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్స్ 5.28 శాతం వాటా కలిగి ఉండగా.. విదేశీ పెట్టుబడి దారులు 18. 2 శాతం కలిగి ఉన్నారు. సెప్టెంబర్ 30, 2023 తో ముగిసిన రెండో త్రైమాసికంలో ఈ కంపెనీ నెట్ ప్రాఫిట్ 10 శాతం మేర పెరిగి రూ. 940 కోట్లుగా నమోదు చేసింది.

# ఈ బ్యాంక్‌లో వడ్డీ రేట్లు పెంపు.. ఎక్కువ లాభం!



మీరు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుంటున్నారా? అయితే మీకో గుడ్‌న్యూస్. ప్రముఖ బ్యాంక్ వివిధ టెన్యూర్లపై ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు పెంచింది. అలాగే గరిష్ఠంగా 8 శాతం మేర వడ్డీ ఇస్తోంది. ఈ క్రమంలో ఎందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభమో తెలుసుకుందాం. బ్యాంకులో డబ్బులు దాచుకుని అధిక వడ్డీ రేట్లు పొందాలను భావిస్తున్న వారికి ఇదే మంచి తరుణం. దేశీయ దిగ్గజ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఆర్‌బీఎల్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచింది. పెంచిన వడ్డీ రేట్లు నవంబర్ 24, 2023 నుంచి అమలులోకి వచ్చినట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన టెన్యూర్ డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచుతున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఆర్‌బీఎస్ బ్యాంకులో 7 రోజుల నుంచి 10 ఏళ్ల టెన్యూర్ గల డిపాజిట్లపై 3.5 శాతం నుంచి 8.00 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. అందులో.. 546 రోజుల నుంచి 24 నెలల లోపు డిపాజిట్లకు గరిష్ఠంగా 8.00 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 8.50 శాతం వడ్డీ అందిస్తోంది. ఆర్‌బీఎల్ బ్యాంకు లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు 7 రోజుల నుంచి 14 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 15 రోజుల నుంచి 45 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.00 శాతం వడ్డీ ఇస్తోంది. 46 రోజుల నుంచి 90 రోజుల టెన్యూర్ కలిగిన డిపాజిట్లపై 4.50 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.

# తీవ్ర ఉత్కంఠ నడుమ..



బాంబులు, ఫిరంగుల మోతతో గత 50 రోజులుగా దద్దరిల్లిన గాజా నగరంలో ప్రస్తుతం కాస్త తెరిపినిచ్చింది. హమాస్, ఇజ్రాయేల్ మధ్య కాల్పుల విరమణతో పాటు బందీల విడుదలకు అంగీకారం కుదిరింది. దీంతో నాలుగు రోజులు కాల్పులను ఆపేయాలని నిర్ణయించారు. తమ వద్ద బందీలుగా ఉన్నవారిలో 50 మందిని విడుదల చేయడానికి హమాస్.. 150 మంది పాలస్తీనా ఖైదీలను వదిలిపెట్టాలని ఇజ్రాయేల్ ఒప్పుకున్నారు. ఇందులో భాగంగా బందీల విడుదల ప్రక్రియ శుక్రవారం మొదలయ్యింది. హమాస్ చెరలోని బందీల విడుదల కొనసాగుతోంది. కొద్ది గంటల జాప్యం అనంతరం రెండో విడతలో 17 మంది బందీలను విడుదల చేసింది. 14 మంది ఇజ్రాయేలీలు, నలుగురు థాయ్ పౌరులు సహా 17 మంది ఆదివారం ఇజ్రాయేల్‌కు చేరుకున్నారు. వీరిని రఫా సరిహద్దుల వద్ద అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీకి అప్పగిస్తున్న ఫుటేజ్ స్థానిక మీడియాలో ప్రసారం అవుతోంది. విడుదలైన ఇజ్రాయేలీ పౌరుల్లో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, ఓ టీనేజర్ ఉన్నట్టు ఇజ్రాయేల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కార్యాలయం ప్రకటించింది.

గాజాకు మానవతా సాయం అందజేయడంలో తాత్సారం అసంతృప్తితో ఉన్న హమాస్.. బందీల విడుదలకు వెనుకాడింది. దీంతో అనుకున్న సమయానికి బందీల విడుదల కావడం లేదు. తొలి విడతలో శుక్రవారం 24 మందికి హమాస్ విముక్తి కల్పించగా.. ఇజ్రాయేల్ జైలు నుంచి 39 మంది పాలస్తీనా పౌరుల్ని విడుదల చేసింది. ఈ ప్రక్రియ సజావుగా సాగింది. థాయ్‌లాండ్‌కు చెందిన 10 మంది, ఓ ఫిలిప్పీన్స్ జాతీయుడు హమాస్ చెర నుంచి విడుదలయ్యారు. బందీలకు ప్రస్తుతం స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బందీలు కోలుకుంటున్నారని, వారిని కుటుంబాలకు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇజ్రాయేల్ సైన్యం వెల్లడించింది. అయితే, రెండో దశలో శనివారం 14 మందిని హమాస్.. ఇజ్రాయేల్ 40 మందికిపైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాల్సి ఉంది. ఖతార్, ఈజిప్టు మధ్యవర్తిత్వంతో హమాస్, ఇజ్రాయేల్ మధ్య నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల విడుదలపై ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా 50 మంది బందీలను హమాస్.. 150 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయేల్ విడుదల చేయాలని అంగీకరించాయి. ఈ క్రమంలో శుక్రవారం నుంచి బందీల విడుదల ప్రక్రియ మొదల య్యింది. శనివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత రెండో దశలో 17 మందిని హమాస్ అప్పగించగా.. 33 మంది మైనర్లు సహా 39 మంది పాలస్తీనా పౌరులను ఇజ్రాయేల్ అప్పగించింది. దౌత్యం గురించి తెలిసిన పాలస్తీనా అధికారి మాట్లాడుతూ.. ఇజ్రాయేల్‌తో అంగీకరించిన నాలుగు రోజుల సంధిని హమాస్ కొనసాగిస్తుందని అన్నారు. అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయేల్‌పై హమాస్ విరుచుకుపడి.. 1,400 మందిని చంపి, 240 మందిని బందీలుగా పట్టుకున్న విషయం తెలిసిందే. దాదాపు 50 రోజుల తర్వాత మొదటిసారి కాల్పులను నిలిపివేశారు. హమాస్ దాడికి ప్రతిస్పందనగా గాజాపై బాంబులు, ఫిరంగుల వర్షంతో ఇజ్రాయేల్ విరుచుకుపడింది. ఇప్పటి వరకు దాదాపు 14,800 మంది చనిపోగా.. వారిలో 40% మంది పిల్లలు మరణించారని పాలస్తీనా ఆరోగ్య అధికారులు శనివారం తెలిపారు.

# ఇజ్రాయెల్ 'ఇన్‌ఫార్మర్ల'ను దారుణంగా చంపి..



ఇజ్రాయెల్ 'ఇన్‌ఫార్మర్ల'ను దారుణంగా చంపి.. మృతదేహాలు వేలాడదీత ఇజ్రాయెల్‌కు 'ఇన్‌ఫార్మర్లు'గా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను పాలస్తీనాకు చెందిన 'రెసిస్టెన్స్ సెక్యూరిటీ' ఉగ్రవాదులు దారుణంగా చంపారు. వెస్ట్ బ్యాంక్: ఇజ్రాయెల్‌కు 'ఇన్‌ఫార్మర్లు'గా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను పాలస్తీనాకు చెందిన 'రెసిస్టెన్స్ సెక్యూరిటీ' ఉగ్రవాదులు దారుణంగా చంపారు. వారి మృతదేహాలను ఈడ్చుకెళ్లి స్తంభానికి వేలాడదీశారు. పాలస్తీనాలోని వెస్ట్ బ్యాంక్‌లో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 6న వెస్ట్ బ్యాంక్‌లోని తుల్కరేమ్ శరణార్థి శిబిరానికి చెందిన ఇద్దరు పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ భద్రతా దళాలకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇజ్రాయెల్ ఆర్మీ ఆ శిబిరంపై దాడి చేసింది. పాలస్తీనాకు చెందిన ముగ్గురు కీలక ఉగ్రవాదులను హతమార్చింది. కాగా, ఈ సంఘటన నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున వెస్ట్ బ్యాంక్‌లోని ఆ శరణార్థి శిబిరానికి పాలస్తీనా మిలిటెంట్లు చేరుకున్నారు. ఇజ్రాయెల్‌కు ఇన్‌ఫార్మర్‌గా పని చేసిన ఇద్దరు పాలస్తీనియన్లను చంపారు. వారి మృతదేహాలను వీధుల్లో ఈడ్చుకెళ్లగా అక్కడి జనం కాళ్లతో తన్నారు. అనంతరం ఒక విద్యుత్ స్తంభానికి మృతదేహాలను వేలాడదీశారు. మృతులను 31 ఏళ్ల హంజా ముబారక్, 29 ఏళ్ల ఆజం జుబ్రాగా గుర్తించినట్లు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పేర్కొంది. మరోవైపు పాలస్తీనాకు చెందిన 'రెసిస్టెన్స్ సెక్యూరిటీ' సంస్థ ఈ సందర్భంగా ఒక హెచ్చరిక జారీ చేసింది. 'ఏ ఇన్‌ఫార్మర్ లేదా ఏ దేశద్రోహిని ఊపేక్షించబోం. మా యోధుల హత్యకు సంబంధించిన కేసులో ప్రమేయం ఉన్నట్లు రుజువైతే మేం దాడి చేస్తాం. వెంబడించి మరీ మరణశిక్ష విధిస్తాం' అని పేర్కొన్నట్లు ఇజ్రాయెల్‌కు చెందిన న్యూస్ ఛానల్ వెల్లడించింది.

# హమాస్ విధ్వంసంతో పోల్చిన రాయబారి




ముంబై దాడులను ఇజ్రాయెల్‌పై హమాస్ విధ్వంసంతో పోల్చిన రాయబారి న్యూఢిల్లీ : 2008లో ముంబైలో జరిగిన ఉగ్ర దాడులను ఇజ్రాయెల్‌పై పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్ అక్టోబర్ 9న చేపట్టిన దాడులతో దౌత్యవేత్త నోర్ గిలన్ పోల్చారు. రెండు దాడుల్లో జన జీవనాన్ని ధ్వంసం చేసి ప్రజల్లో భయాం దోళనలు రేకెత్తించాలని ఉగ్రవాదులు కోరుకున్నారని భారత్‌లో ఇ్రాయెల్ రాయబారి గిలన్ అన్నారు. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు భారత్ వెన్నంటి నిలిచిందని చెప్పారు. ఉగ్రమూకలు ముంబైలో ప్రజల ఇండ్లలోకి వచ్చి విధ్వంసం సృష్టించి భయాన్ని రేకెత్తించారు. అదే రీతిలో ఇజ్రాయెల్‌పై హమాస్ వ్యవహరించింది. ఉగ్రవాదులు ప్రజలను చంపడమే కాదు బతికున్నవారిలో భయాన్ని కలిగించాలని వారు కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రపంచానికి సవాల్ విసిరిన ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో చేతులు కలపాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ దేశాలు, ప్రజలు సమిష్టిగా ఉగ్రవాదంపై పోరాడాలని అన్నారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఈటీ)ని ఇజ్రాయెల్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత రాయబారి ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబై దాడులకు లష్కరే తోయిబా తెగబడిన క్రమంలో గిలన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇజ్రాయెల్ హెచ్చరికల మధ్య 17 మంది బందీలను విడుదల చేసిన హమాస్




ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. ఇజ్రాయెల్ హెచ్చరికల మధ్య 17 మంది బందీలను విడుదల చేసిన హమాస్ గాజా: ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. అయితే అనుకున్న సమయానికి బందీలను విడుదల చేయకపోవడంతో గాజాపై తమ సైన్యాలు దాడికి దిగడానికి సద్ధమవుతున్నాయని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీచేసింది. దీంతో శనివారం అర్ధరాత్రి తర్వాత 17 మందిని విడుదల చేసింది. ఈజిప్ట్ వైపున్న రఫా సరిహద్దుల్లో వారిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారుతాజాగా విడుదల చేసిన వారిలో 13 మంది ఇజ్రాయెల్ పౌరులు ఉండగా, మరో నలుగురు థాయ్ జాతీయులు. అందులో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, టీనేజర్లు ఉన్నారని అధికారులు చెప్పారు. వారిని ఇజ్రాయెల్‌లోని దవాఖానల్లో చేర్చినట్లు వెల్లడించారు. కాగా, ఒప్పందంలో భాగంగా తన వద్ద బందీగా ఉన్న 42 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. తొలివిడుతలో 24 మంది బందీలను హమాస్ వదిలేసిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్-హమాస్ నాలుగు రోజుల కాల్పుల విరమణ ఒప్పందంతో ఇరు పక్షాల మధ్య రెండు నెలలుగా జరుగుతున్న యుద్ధానికి విరామం లభించింది. ఈ సమయంలో బందీలను పరస్పరం మార్చుకోవడంతోపాటు గాజాకు మానవతా సాయం అందించాలని ఓ నిర్ణయానికి వచ్చాయి. ఇందులో భాగంగా హమాస్ 50 మంది బందీలను, ఇజ్రాయెల్ 150 మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టాల్సి ఉంది.

# కాల్పుల విరమణ ఒప్పందాన్ని అతిక్రమించిన ఇజ్రాయెల్..



వెస్ట్‌బ్యాంక్‌లో ఆరుగురిని కాల్చిచంపారన్న హమాస్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ అతిక్రమిం చిందని హమాస్ ఆరోపించింది. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైన్యాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనియన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అతిక్రమించిన ఇజ్రాయెల్.. వెస్ట్‌బ్యాంక్‌లో ఆరుగురిని కాల్చిచంపారన్న హమాస్ గాజా: కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ అతిక్రమించిందని హమాస్ ఆరోపించింది. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైన్యాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనియన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుమారు రెండు నెలలుగా జరుగుతున్న యుద్ధానికి ఈ నెల 24న విరామం లభించింది. ఇరుపక్షాలు నాలుగు రోజులపాటు కాల్పులు జరపొద్దని ఒప్పందం చేసుకున్నాయి. దీతో శుక్రవారం నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అయితే రెండు రోజులు గడవకముందే ఇజ్రాయెల్ ఆ ఒప్పందానికి తూట్లుపొడుస్తూ.. వెస్ట్ బ్యాంక్‌లోని క్వబాటియా, రమాల్లా, జెనిన్ ప్రాంతాల్లో కాల్పులకు పాల్పడిందని ప్రకటించింది. సైనికుల కాల్పుల్లో మరణించిన వారిలో 25 ఏండ్ల డాక్టర్‌తోపాటు మరో ఐదుగురు ఉన్నారు. ఒక్క జెనిన్‌లోనే నలుగురు చనిపోయారని చెప్పింది. కాగా, అక్టోబర్ 7న ప్రారంభమైన ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 15 వేలకుపైగా పాలస్తీనియనల్లు మృతిచెందగా, 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించారు.

# భోజనం తర్వాత ఆసనాలు







ఈ రోజుల్లో జీర్ణ సమస్యల కారణంగా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. భోజనం తర్వాత కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఉద్యోగాల్లో ఒత్తిడి పెరగడం, చెడు ఆహార అలవాట్లు, లైఫ్‌స్టైల్ మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది జీర్ణ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. చిన్నవయస్సులో ఉన్నవారు కూడా.. తిన్న ఆహారం సరిగ్గా అరిగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. జీర్ణవ్యవస్థను గాడిలో పెట్టుకోవడానికి, జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి.. కొన్ని యోగాసనాలు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. భోజనం చేసిన తర్వాత.. కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ సక్రమంగా జరగడమేకాదు, బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేయండి.

వజ్రాసనం.. తిన్న ఆహారం సరిగా జీర్ణంకాక కడుపుబ్బరం, తేన్పులతో బాధపడుతున్నారా? అయితే వజ్రాసనం వేయటం సాధన చేయండి. ఇది మలద్వారం, జననాంగాలకు మధ్య ఉండే వజ్రనాడిని ప్రభావితం చేస్తుంది. వజ్రాసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను తిన్నగా చాచి కూర్చోవాలి. ఒకదాని తర్వాత మరో కాలును మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి తీసుకురావాలి. పాదాలను పిరుదుల కిందికి తీసుకురావాలి. మడమలు ఎడంగా ఉంచుతూ.. బొటనవేళ్లు తాకేలా చూసుకోవాలి. అరచేతులను మోకాళ్ల మీద ఆనించి ఉంచాలి. శరీర బరువు పిరుదుల మీద సమానంగా పడేలా చూసుకోవాలి.

తల, వెన్నెముక నిటారుగా ఉంచాలి. కళ్లు మూసుకొని నిదానంగా శ్వాసను తీసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉండి తిరిగి మామూలు స్థితికి చేరుకోవాలి. వజ్రాసనం వేసేటప్పుడు ధ్యాసను శ్వాస మీద కేంద్రీకరించాలి.

ఊర్ధ్వ ప్రసారిత పదాసనం.. ఈ రివర్స్ భంగిమ.. మీ జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి అద్భుతమైన మార్గం. రక్త ప్రవాహాన్ని రివర్స్ చేయడం ద్వారా.. మీ పేగుల నుంచి వ్యర్థాలు, వాయువులు తరలించడానికి గురుత్వాకర్షణ సహాయపడుతుంది. ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం వంటి జీర్ణక్రియ సమస్యలు తగ్గుతాయి. ఊర్ధ్వ ప్రసారిత పదాసనం వేయడానికి.. మీరు గోడకు దగ్గరగా నేల మీద వెలకిలా పడుకోండి. ఆ తర్వాత గోడకు కాళ్లను ఆనించి ఉంచండి. మీ చేతులను చాపి విశ్రాంతి తీసుకోండి. సాధారణంగా శ్వాస తీసుకుంటూ.. 5 నుంచి 10 నిమిషాల వరకు ఈ ఆసనంలో ఉండండి.?

సుప్త బద్ధకోణాసనం.. ఈ సున్నితమైన భంగిమ ఉదర అవయవాలను ప్రేరేపిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇది పొత్తికడుపు, పొత్తికడుపులో ఉద్రిక్తతను కూడా విడుదల చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వెలకిలా పడుకుని.. మీ అరికాళ్లను దగ్గరకు తీసుకురండి.

మీ మోకాళ్లను బయటకు విస్తరించండి. చేతులను పొట్టపై ఉంచి. 5 నుంచి 10 నిమిషాల పాటు ఈ స్థితిలో ఉండిండి.

గోముఖాసనం... ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం.. పొత్తికడుపు కండరాలను విస్తరించి, వాటి పనితీరును మెరుగుపరుస్తుంది, కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ఈ ఆసనం వేయడానికి.. ముందుగా కాళ్లను నేలకి సమాంతరంగా చాచి కూర్చోవాలి. తర్వాత కుడి మడమను ఎడమ కాలి తుంటిభాగం తగిలేలా, ఎడమ మడమను కుడికాలి తుంటిభాగానికి దగ్గరగా తీసుకురావాలి.

రెండు మోకాళ్లు ఒకదానిపై ఒకటి వచ్చేలా చూసుకోవాలి. ఒత్తిడి లేకుండా కాళ్లను సర్దుబాటు చేసుకుంటూ వెన్నెముక నిటారుగా ఉంచాలి. శ్వాస మామూలుగా తీసుకుంటూ.. రెండు చేతులను వీపు వెనక్కి పెట్టి రెండు చేతుల వేళ్లనూ లాక్ చేయాలి.

తల, వెన్నెముక నిదానంగా ఉండేటట్లు సరిచేసుకోవాలి. ఈ ఆసనంలో నిమిషం పాటు ఉండాలి.

# బాదం ఎక్కువగా తింటున్నారా..?




డ్రైఫ్రూట్స్‌లో బాదం గురించి స్పెషల్‌గా చెప్పనవసరం లేదు. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

బాదంలోని విటమిన్ ఇ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. చర్మంలోని కొల్లాజెన్‌ను రక్షించి చర్మం ఎక్కువ కాలంపాటు యవ్వనంగా ఉండేలా చేస్తుంది. వీటిని రోజూ తింటే.. క్యాన్సర్, అల్జీమర్స్ లాంటి భయానక వ్యాధులనూ నిరోధిస్తుంది. బ్లడ్ షుగర్ స్థాయిని నియంత్రిస్తుంది. అయితే, చాలామంది బాదం ఆరోగ్యానికి మంచిదనే ఉద్దేశంతో అతిగా తింటుంటారు. బాదం లిమిట్‌కు మించి తింటే.. అనేక దుష్ప్రబావాలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జీర్ణ సమస్యలు ఎదురవుతాయ్.. బాదం పప్పులు అతిగా తింటే.. కడుబు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయి. బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. శరీరం ఫైబర్ ఎక్కువగా తీసుకోలేదు. మీ ఫైబర్ ఎక్కువగా తీసుకుంటుంటే.. నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకోండి. అయితే, బాదం అతిగా తినడం కూడా నివారించండి.

విటమిన్ ఇ మితిమీరిపోతుంది.. 100 గ్రాముల బాదంపప్పులో మీరు బాదం అతిగా తీసుకుంటుంటే.. మీ శరీరానికి ఎంత విటమిన్ ఇ అందుతుందో అర్థం చేసుకోండి. శరీరంలో విటమిన్ ఇ స్థాయిలు ఎక్కువైతే.. అతిసారం, బలహీనత, అస్పష్టమైన దృష్టి వంటి సమస్యలు ఎదురవుతాయి.

బరువు పెరుగుతారు.. బాదంపప్పులో ఫ్యాట్ కంటెంట్, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. సుమారు 100 గ్రాముల బాదంపప్పు మీకు 50 గ్రాముల కొవ్వును అందిస్తుంది, అయితే ఇందులో ఎక్కువ భాగం మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి గుండెకు ఆరోగ్యకరం. కానీ మీకు శారీరక శ్రమ తక్కువగా ఉంటే.. శరీర కొవ్వు పేరుకుపోతుంది.

కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది.. బాదం అతిగా తీసుకుంటే.. కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది. శరీరంలో కాల్షియం ఆక్సలేట్‌లు ఎక్కువగా ఉండి, స్రవించనప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. బాదంపప్పులో ఆక్సలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు, మీ కుటుంబ సభ్యుల్లో కిడ్నీ స్టోన్స్ సమస్య ఉంటే.. బాదం మితంగా తీసుకుంటేనే మంచిది.

అలెర్జీలు ఇబ్బంది పెడతాయ్.. బాదం గింజలను మితంగా తినడం వల్ల మీకు ఎలాంటి హాని ఉండదు. కానీ వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఎలర్జీ కారణంగా దద్దుర్లు, చర్మ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి, మీరు బాదం గింజలను తీసుకున్న తర్వాత అలెర్జీలను గుర్తిస్తే డాక్టర్‌ను కలవడం మేలు.

వ్యర్థాలు పేరుకుంటాయి.. బాదం పప్పులు అతిగా తింటే.. మీ శరీరంలో విష పదార్థాలు పేరుకునే ప్రమాదం ఉంది. ఈ నట్స్‌లో హైడ్రోసియానిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అతిగా తీసుకుంటే.. శ్వాస సమస్య, నరాల విచ్ఛిన్నం, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయి. గర్భిణులకు మరింత హానిచేస్తుంది.

# ఈ సమస్యలు ఉన్న వ్యక్తులు.. కాఫీ తాగొద్దు..!

కప్పు కాఫీ తాగనిదే చాలామందికి రోజు స్టార్ట్ కాదు. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి..బద్ధకాన్ని వదిలించుకోవడానికి..తలనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి.. రియాక్టివేట్ అవ్వడానికి కాఫీ తాగుతుంటారు. కాఫీ మితంగా తీసుకుంటే.. టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని, డిప్రెషన్, ఒత్తిడి కంట్రోల్ చేయడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు బరువు తగ్గడానికి తోడ్పడుతుందని అంటున్నారు.



అయితే, కాఫీ ప్రతి ఒక్కరూ తాగకూడదని నిపుణులు అంటున్నారు.

నిద్రలేమితో బాధపడే వ్యక్తులు.. నిద్రలేమి సమస్యతో బాధపడే వ్యక్తులు.. కాఫీని పూర్తిగా దూరం పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో అధికంగా ఉండే కెఫిన్ మీ నిద్ర చక్రానికి భంగం కలిగిస్తుంది. కెఫిన్ మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతుంది, తక్కువ నిద్రపోయినా మీరు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారు. ఇది మీరు పొందే లోతైన, స్లో-వేవ్ స్లీప్ మొత్తాన్ని కూడా తగ్గిస్తుంది, ఇది మరుసటి రోజు రిఫ్రెష్‌గా ఉండటానికి కీలకమైన దశ. మన మేల్కొనే సమయంలో మెదడులో ఉత్పత్తి అయ్యే నిద్రను ప్రోత్సహించే రసాయనమైన అడెనోసిన్ గ్రాహకాలను నిరోధించి.. కెఫిన్ మెదడును ప్రభావితం చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు.. కాఫీ తాగితే, వారి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

జీవక్రియ తక్కువగా ఉన్నవారు.. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కాఫీకి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతగా మానలేకపోతే.. ఉదయం పూట ఒక కప్పు మాత్రమే తాగాలని సూచిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ డ్రింక్స కొన్ని విటమిన్లు, ఖనిజాల శోషణను నిరోధిస్తాయి, ఇది దీర్ఘకాలంలో ఉబ్బరం, వాపుకు దారితీస్తుంది. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కెఫిన్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేరని నిపుణులు అంటున్నారు. దీంతో ఆందోళన, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు.



ఆందోళనతో బాధపడే వ్యక్తులు.. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ కొన్నిసార్లు భయాందోళన, వేగవంతమైన హృదయ స్పందన వంటి ఆందోళన లక్షణాలను ప్రభావితం చేస్తుంది. మీరు ఆందోళనతో బాధపడుతుంటే.. కాఫీకి దూరంగా ఉండండి. కెఫిన్ తలనొప్పి, అలసట, చికాకు, నిరాశకు కారణమవుతుంది. జీర్ణక్రియ సమస్యలున్న వారు కాఫీకి దూరంగా ఉంటే మంచిది. మరీ తప్పదనుకుంటే రోజుకు ఒక కప్పు మాత్రమే తీసుకోవాలి.

గర్భం ధరించిన మహిళలు... పాలిచ్చే తల్లులు కాఫీ తాగకపోవడమే మేలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ తాగాలనుకుంటే మాత్రం డాక్టర్ సలహాలు తీసుకోవాలంటున్నారు.

ఎసిడిటీ సమస్యలు ఉన్నవారు కూడా కాఫీని దూరం పెట్టడం మేలు. ఒకవేళ కాఫీని కచ్చితంగా రుచి చూడాలనుకుంటే మాత్రం భోజనం చేసిన తర్వాత తాగడం మంచిది.

# పడుకున్న వెంటనే నిద్రపట్టాలంటే

కొందరికి పడుకోగానే నిద్రపడుతుంది. మరికొంతమందికి ఏం చేసినా నిద్రపట్టదు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. టెన్షన్స్, ఒత్తిడి, ఆలోచనలు, హెల్త్ ప్రాబ్లమ్స్ ఇలాంటి చాలా కారణాలే ఉన్నాయి. వీటన్నింటి దూరం చేసి హ్యాపీగా నిద్రపోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి కారణంగా చక్కగా నిద్రపోతారు. అవేంటో తెలుసుకోండి. యోగా చేయడం వల్ల కూడా శరీరం, మనస్సు రెండూ హెల్దీగా మారతాయి. యోగాసనాలు చేస్తే ఒత్తిడి దూరమై చక్కగా నిద్రపడుతుంది. ఈ ఆసనాలు వేస్తే మానసిక ప్రశాంతత పెరిగి నిద్ర బాగా పడుతుంది. ఇందులో ఎక్కువగా శవాసన, సేతు బంధాసనాలు ఉన్నాయి. మనం పడుకునే గది కూడా ప్రశాంతంగా ఉండేలా చూసుకోండి. పడుకునే రూమ్ వెలుతురు తక్కువగా ఉండాలి. దిండ్లు, బెడ్‌షీట్స్ క్లీన్ అండ్ నీట్‌గా ఉంటే హ్యాపీగా నిద్రపోతారు. చమోమిలే టీ.. రాత్రి పడుకునే ముందు ఓ హెర్బల్ టీ తాగితే చక్కగా నిద్రపడుతుంది. కానీ, కొన్ని హెర్బల్ టీలు తీసుకుంటే చక్కగా నిద్ర వస్తుంది. అందులో భాగంగా చమోమిలే టీ తాగితే నిద్ర సామర్థ్యం మెరుగుపడుతుంది. ఇది నిద్రలేమికి చెక్ పెడుతుంది. మంచి సంగీతం కూడా నిద్రని మెరుగ్గా మారుస్తుందని మీకు తెలుసా.. మంచి మైల్డ్ మ్యూజిక్ వింటుంటే హ్యాపీగా నిద్రపోతారు. అయితే పడుకోవడానికి రెండు గంటల ముందు వింటే మనసు ప్రశాంతంగా మారుతుంది. స్లీప్ మాస్క్ కారణంగా కూడా చక్కగా నిద్రపోతారు. పడుకోవడానికి గంట ముందుగానే టీవీలు, ఫోన్స్ దూరం పెట్టి స్లీప్ మాస్క్ వేసుకోండి. దీని వల్ల మీ కళ్ళు ఆటోమేటిగ్గా నిద్రకి రెడీ అయిపోయినట్లుగా ఉంటాయి. కాబట్టి, హ్యాపీగా నిద్రపోతారు. ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అయిపోతే త్వరగా పడుకుంటారని మర్చిపోవద్దు.






# ఈ ఆయిల్ రాస్తే 40లోనూ అందంగా..








స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఏ వయసులో అయినా అందంగా కనిపించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో 40 ఏళ్ళొచ్చాక స్కిన్ మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

కొన్ని నేచురల్ ప్రోడక్ట్స్ మిమ్మల్ని యవ్వనంగా, కాంతివంతంగా చేస్తుంది. అలాంటి కొన్ని ప్రోడక్ట్స్ గురించి తెలుసుకుని వాటిని ఫాలో అయితే చర్మాన్ని మెరిపించుకోవచ్చు. అలాంటి కొన్నింటి గురించి తెలుసుకుందాం.

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

ఐక్రీమ్.. ఐ క్రీమ్ అప్లై చేయడం వల్ల మీ ముఖంలో అత్యంత సున్నితమైన చర్మం. కాబట్టి, వాటిని కూడా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దానికోసం ఐక్రీమ్ వాడడం చాలా మంచిది. దీని వల్ల కంటి చుట్టూ ఉన్న చర్మం ఈవెన్‌గా కనిపిస్తుంది.

నైట్ క్రీమ్.. ఇక నైట్ టైమ్ గ్రేప్ సీడ్ ఆయిల్ ఉన్న క్రీమ్స్, మాయిశ్చరైజర్స్ వాడడం మంచిది. దీని వల్ల స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అందంగా కనిపిస్తుంది. కాబట్టి కచ్చితంగా క్రీమ్ వాడేలా చూసుకోండి.

ఎక్స్‌ఫోలియేషన్.. గ్లైకోలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ సరిగ్గా పనిచేస్తుంది. ముడతలని తగ్గించి స్కిన్ మెరిసేలా చేస్తుంది. వారానికి 2 సార్ల కంటే ఎక్కువగా వాడొద్దు.


టోనింగ్.. సహజమైన రెటినోల్ ఉన్న టోనర్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, బిగుతుగా మారుతుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. ఇందులో నేచురల్‌గా ఉన్నవాటిని ఎంచుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయని గుర్తుపెట్టుకోండి.

మాయిశ్చరైజర్.. పగటిపూట ఎస్పీఎఫ్ ఉన్న మాయిశ్చరైజర్ రాయండి. యూవీఏ, యూవీబి ఉన్న మాయిశ్చరైజర్ చర్మాన్ని ఎండ నుంచి వచ్చే హానికరమైన ప్రభావాల నుండి కాపాడుతుంది.

క్లెన్సర్.. క్లెన్సర్‌లలో హైలురోనిక్ యాసిడ్ ఉన్న ప్రోడక్ట్ వాడొచ్చు. దీని వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. దీని వల్ల చర్మంపై గీతలు, ముడతలు తగ్గుతాయి. చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది.

విటమిన్ ఈ ఆయిల్.. విటమిన్ ఈ ఆయిల్ కూడా స్కిన్ టోన్‌కి మేలు చేస్తుంది. దీని వల్ల చర్మ క్యాన్సర్‌కి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, దీనిని కూడా రెగ్యులర్‌గా అప్లై చేయాలి.

# పెళ్ళి చేసుకోకపోవడమే మంచిది..





ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, రిలేషన్ షిప్ అనే ఫీలింగ్స్‌ని ఎంజాయ్ చేయాలనుకుంటారు. అయితే, కొంతమంది వీటిలోకి అడుగుపెట్టాలంటే భయపడుతుంటారు. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. వాటి నుంచి ఎలా బయటపడాలో తెలుసుకోండి.

ఎవరు ఎవరితోనైనా ప్రేమలో పడొచ్చు. వారితో లైఫ్ స్టార్ట్ చేయొచ్చు. అయితే, రిలేషన్‌షిప్ స్టార్ట్ చేసే ముందు మీరు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలి. అప్పుడే అది హ్యాపీగా ఉంటుంది. కానీ, కొంతమందికి కొన్ని భయాలుంటాయి. దీనికి చాలానే కారణాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏంటి. వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోండి.

ప్రశాంతంగా లేనప్పుడు.. ఏ పని చేసేప్పుడైనా మనం, మన మనస్సు ప్రశాంతంగా ఉండాలి. అప్పుడే ఆ రిలేషన్ బావుంటుంది. ఎంజాయ్ చేస్తారు. అలా లేనప్పుడు ఆ రిలేషన్ స్టార్ట్ చేసినా ఎంజాయ్ చేయలేరు. కాబట్టి, ఏ ఆలోచనలతోనో మీరు రిలేషన్‌షిప్ మొదలుపెట్టడానికి భయపడతారు. కాబట్టి, మీరు ఎప్పుడైతే మానసికంగా, శారీరకంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే రిలేషన్‌ని మొదలు పెట్టడం మంచిది.

కనెక్ట్.. ప్రేమైనా, పెళ్ళైనా సరే కాబోయే పార్ట్‌నర్‌తో కనెక్ట్ అయినప్పుడే సక్సెస్ అవుతుంది. కాబట్టి, మీకు ఇష్టం లేకపోయినా ఆ రిలేషన్‌లోకి వెళ్ళే బదులు సోలోగా ఉండడమే సో బెటర్ అనుకుంటారు. అలాంటప్పుడు, ముందుగా మాట్లాడండి. ఒకరికొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేసి తర్వాత రిలేషన్‌షిప్ మొదలుపెట్టండి.

అందరినీ చూసి..మన చుట్టూ ఉన్నవారు పెళ్ళి, ప్రేమలతో బిజీగా ఉన్నారు. మనం కూడా మనం కూడా మొదలెట్టాల్సిందేనని రిలేషన్ షిప్ స్టార్ట్ చేయొద్దు. ఇలాంటి కారణాలతో రిలేషన్ షిప్ స్టార్ట్ చేస్తే మీరు, మీతో పాటు మీ పార్ట్‌నర్ కూడా హ్యాపీగా ఉండలేరు.

త్వరగానే బోర్‌గా ఫీల్ అయితే.. కొందరికీ ఏ పనులపైనా అయినా కూడా త్వరగా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. దీని వల్ల మీకు మీ రిలేషన్‌షిప్ కూడా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, అలా చేయకుండా కమిట్‌మెంట్‌గా ఉంటేనే ముందుకెళ్ళడం మంచిది.

స్వేచ్ఛగా ఉండాలనుకుంటే.. కొంతమందికి కమిటెడ్‌గా ఉండడం అస్సలు నచ్చదు. తమని వేరేవారు క్వశ్చన్ వేయకూడదు ఎలాంటి రిస్ట్రిక్షన్స్ ఉంచొద్దు. ఇలాంటప్పుడు మీరు అలాంటి రిలేషన్‌షిప్‌లోకి వెళ్ళకుండా ఉండడమే మంచిది. ఎందుకంటే సమస్యలు ఉంటాయి. కొన్ని బాధ్యతలు ఉంటాయి. వీటన్నింటిని మీరు హ్యాండిల్ చేయడం ఇబ్బందిగా ఫీల్ అవుతారు. కొంతమందికి ఎక్స్ తాలుకూ జ్ఞాపకాలు, ఆ ఆలోచ నలు ఉంటే అప్పుడే కొత్త బంధంలోకి వెళ్ళకపోవడం మంచిది. దీంతో మీరు మానసికంగా కనెక్ట్ కాలేకపోవచ్చు. కాబట్టి, వీటికి దూరంగా ఉండడం మంచిది.



రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ ఎంత పెద్ద డిజాస్టర్‌గా నిలిచిందో అందరికీ తెలిసిందే. ఐదారు వందల కోట్ల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఈ మూవీ కనీస వసూళ్లను కూడా సాధించలేకపోయింది. మొత్తంగా ఈ మూవీకి వంద కోట్ల షేర్ వచ్చిందా? అన్నది కూడా అనుమానమే. ఇక ఈ మూవీని అందరూ గాలికి వదిలేశారు. దిల్ రాజు అయితే రిలీజ్ రోజు నుంచే ఈ మూవీని వదిలేశాడు.

రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. కనీసం తమన్ సైతం తన పాటలతో సినిమా మీద హైప్ పెంచలేకపోయాడు. జరగండి, రా మచ్చ ఇలా ఏ పాట కూడా జనాలను అంతగా మెప్పించలేదు. తమన్ ఇచ్చిన ఏ పాట కూడా ఛార్ట్ బస్టర్‌గా నిలవలేదు. అన్ని పాటల్లోకెల్లా నా నా హైరానా అంతో ఇంతో జనాల్లో నానింది. ఇప్పుడు రీల్స్, ప్రీ వెడ్డింగ్ షూట్లకు ఎక్కువగా ఈ పాటని వాడుతున్నారు. కానీ ఈ పాటను ఫస్ట్ రోజు సినిమాలో పెట్టలేదు. పది కోట్లు పెట్టి తీసిన ఈ

## మృణాల్ ఠాకూర్ మెచ్చిన గేమ్ ఛేంజర్ పాట..

పాటను ఫస్ట్ డే నాడు ప్లే చేయకపోవడం ఏంటని అంతా విమర్శించారు. అయితే నానా హైరానా పాటను రెండో రోజు నుంచే థియేటర్లోకి వదిలారు. ఈ పాటే కాస్త పాజిటివిటీ పెంచేలా ఉందని, ఆ పాట కూడా తీసేస్తే ఎలా అని చాలా మంది ట్రోలింగ్ చేశారు. దీంతో ఆ పాటను యాడ్ చేశారు. కానీ అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇక సినిమాకు పాజిటివ్ టాక్ రాకపోవడంతో అసలు ఆ పాటల్ని కూడా ఎవ్వరూ పట్టించుకోలేదు. ఒక్క పాట కూడా మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా లేకపోవడంతో అందరికీ ఇంట్రెస్ట్ పోయింది. ఇప్పుడు నా నా హైరానా పాట మాత్రం బాగానే ట్రెండ్ అవుతోంది. ఇక ఈ పాటే తనకు ఇప్పుడు ఫేవరేట్ అని మృణాళ్ సైతం హమ్ చేస్తోంది. ఎయిర్ పోర్టులో ఇలా తన ఫ్రెండ్స్‌తో కలిసి మృణాళ్ ఈ పాటను హమ్ చేస్తూ కనిపించింది. రీసెంట్‌గా మృణాళ్ ఠాకూర్ చెన్నైలో జరిగిన కాలేజ్ ఈవెంట్లో కనిపించింది. ఇక ఎన్టీఆర్ ఫ్యాన్స్ అయితే ఆమె మూమెంట్స్‌ను ఎక్కువగా వైరల్ చేశారు. అడివి శేష్‌తో డెకాయిట్ మూవీని ఫినిష్ చేసినట్టుగా సమాచారం అందుతోంది.

# ప్రభాస్‌పై కామెంట్స్



రైటర్ తోట ప్రసాద్ తాజాగా ప్రభాస్ గురించి చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. కన్నప్ప మూవీకి తోట ప్రసాద్ రైటర్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తోట ప్రసాద్ ప్రభాస్‌తో పని చేసిన రోజుల్ని గుర్తు చేసుకున్నాడు. కన్నప్ప కోసం పని చేసిన సంగతుల్ని పంచుకున్నాడు. ప్రస్తుతం తోట ప్రసాద్ మాట్లాడిన మాటలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్నా సాయం చేశాడన్న రైటర్.

రైటర్ తోట ప్రసాద్ తాజాగా ప్రభాస్ గొప్పదనం గురించి చెప్పాడు. బిల్లా కోసం పని చేసిన రోజుల్ని గుర్తు చేసుకున్నాడు. బిల్లా డిస్కషన్ గురించి వెళ్లినప్పుడు ప్రభాస్ ఇచ్చిన ఆతిథ్యం గురించి గొప్పగా చెప్పాడు. ఇవన్నీ కాకుండా తాను హాస్పిటల్లో చేరిన రోజులు, ఆ టైంలోనే ప్రభాస్ తండ్రి కూడా మరణించడం.. అయినా కూడా ప్రభాస్ తన గురించి ఆలోచించి.. కొంత అమౌంట్ పంపిన విషయాల్ని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయ్యాడు.

రైటర్ తోట ప్రసాద్ ప్రస్తుతం కన్నప్ప సినిమాకి పని చేశాడు. అందులో ప్రభాస్ సీన్లకు కూడా స్పెషల్‌గా తోట ప్రసాద్ ఎలివేషన్స్ ఇచ్చాడట. ఇక తోట ప్రసాద్ తనకు ప్రభాస్‌తో ఉన్న రిలేషన్‌ను గుర్తు చేసుకున్నాడు. 2010లో ఆరోగ్యం బాగా లేకపోవడంతో తాను హాస్పిటల్‌లో చేరానని చెప్పుకొచ్చాడు. ఆ టైంలోనే ప్రభాస్ తండ్రి సూర్య నారాయణ రాజు కూడా మరణించారని తోట ప్రసాద్ తెలిపారు.



తండ్రి మరణించిన బాధలో ఉన్నా కూడా ప్రభాస్.. తన గురించి ఆలోచించాడని తోట ప్రసాద్ ఎమోషనల్ అయ్యాడు. తండ్రి మరణించడం అంటే ఎంతటి బాధలో ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. అలాంటి టైంలోనూ తన రైటర్ గురించి ప్రభాస్ ఆలోచించి.. పర్సనల్‌గా ఓ మనిషిని పంపి.. కావాల్సిన డబ్బుని కూడా ఏర్పాటు చేశాడు.. అదే ప్రభాస్ గొప్పదనం అంటూ తోట ప్రసాద్ చాలా ఎమోషనల్ అయిపోయాడు.

పాన్ ఇండియన్ స్టార్‌గా ప్రభాస్‌కు ప్రస్తుతం మినిమం ఐదు వందల కోట్ల కలెక్షన్స్ వస్తాయి. సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా ప్రభాస్‌కు కలెక్షన్స్ వస్తాయి. ప్రస్తుతం ప్రభాస్ రాజా సాబ్, ఫౌజీ చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఆ తరువాత కల్కి 2, సలార్ 2 వంటి చిత్రాలను కూడా పట్టాలెక్కిస్తాడు. ఇక ఈ మధ్యలోనే సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ మూవీని కూడా స్టార్ట్ చేయాల్సి ఉంది. కానీ ఇంత వరకు స్పిరిట్ పట్టాలెక్కలేదన్న సంగతి తెలిసిందే.

# హిట్ 3 టీజర్ రిలీజ్..



నాని బర్త్ డే సందర్భంగా హిట్ 3 టీజర్‌ను రిలీజ్ చేశారు. శైలేష్ కొలను మరింత వయలెంట్‌గా మారినట్టు అనిపిస్తోంది. ఇందులో నాని ఇది వరకు కనిపించనంత యాంగ్రీగా కనిపిస్తున్నాడు. టీజర్ కాబట్టి.. డైలాగ్స్‌కి, యాక్షన్ సీక్వెన్స్‌కి సెన్సార్ చేయించలేదేమో. ఇందులో చూపించిన సీన్లు, డైలాగ్స్ సినిమాలో ఉంటాయో లేవో కూడా అర్థం కావడం లేదు. శైలేష్ కొలను సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా హిట్ ఫ్రాంచైజీలు వస్తున్న సంగతి తెలిసిందే. హిట్ 1లో విశ్వక్ సేన్, హిట్ 2లో అడివి శేష్ అదరగొట్టేశారు. ఇక హిట్ 3లో అర్జున్ సర్కార్ అంటూ నాని మెప్పించబోతోన్నాడు. ఈ మూడో పార్టు మరింత వయలెంట్‌గా ఉండబోతోందని తాజాగా రిలీజ్ చేసిన టీజర్‌ను చూస్తే అర్థం అవుతోంది. నాని బర్త్ డే (ఫిబ్రవరి 24) సందర్భంగా వదిలిన హిట్ 3 టీజర్ ఇప్పుడు నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. నానిని శైలేష్ కొలను యాంగ్రీ యంగ్ మెన్‌గా చూపించాడు. నాని సైతం ఇది వరకు కనిపించనంత రఫ్‌గా, టఫ్‌గా కనిపిస్తున్నాడు. నాని నోటి బూతుల్ని కూడా పలికించారు. ఇక యాక్షన్ సీక్వెన్సులు, ఆ బ్లడ్ బాత్ చూస్తుంటే యానిమల్ అమ్మ మొగుడు, యాంగర్ ఇష్యూలో అర్జున్ రెడ్డికి తాత అన్నట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం నాని హిట్ 3 టీజర్ అయితే చాలా రీఫ్రెషింగ్‌గా, కొత్తగా అనిపిస్తోంది. లాఠీతో కొట్టే సీన్లు, చివర్లో ఆ షాట్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి.

హిట్ 1, హిట్ 2 లోకల్‌గా జరిగాయి. మరి ఈ మూడో పార్టుని కాశ్మీర్‌లోకి తీసుకెళ్లారు. ఆ రెండు పార్టులకు, ఈ మూడో పార్టుకి శైలేష్ కొలను ఎలా లింక్ చేస్తాడో చూడాలి మరి. విశ్వక్ సేన్, అడివి శేష్ వంటి వారిని ఈ మూడో పార్టులో చూపిస్తారా? వారితో ఏమైనా సీన్లు ఉంటాయా? అన్నది చూడాలి. ఈ మూవీ తరువాత మళ్లీ శైలేష్ కొలను నాలుగో పార్ట్ ఎవరితో తీస్తారో అని ఇప్పటి నుంచే చర్చలు మొదలయ్యాయి. హిట్ నాలుగో పార్టులో బాలయ్య కనిపిస్తాడని ఆ మధ్య కొన్ని రూమర్లు వచ్చాయి. మరి శైలేష్ కొలను మైండ్‌లో ఏ హీరో ఉన్నాడో.. ఇదే ఇంత వయలెంట్‌గా ఉందంటే.. నాలుగో పార్ట్ ఇంకెంత వయలెంట్‌గా ఉంటుందో చూడాలి. విశ్వక్, అడివి శేష్, నాని ఇలా అందరూ కలిసి ఏ పార్టులో కనిపిస్తారో మరి.



# హీరో జాయిన్ ఎప్పుడంటే?

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీ కోసం ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో ఎన్టీఆర్-నీల్ మూవీ రూపొందుతోంది. ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ మొదలైంది. పెద్ద ఎత్తున జూనియర్ ఆర్టిస్టులతో ప్రశాంత్ నీల్ షూట్ చేస్తున్న ఫోటోను షేర్ చేశారు. ఎన్టీఆర్ లేకుండానే షూట్ జరుగుతోంది. మార్చి మూడో వారం నుంచి ఎన్టీఆర్ షూట్‌కి హాజరు కాబోతున్నారని సమాచారం. ఈలోపు ఎన్టీఆర్ లేని క్రౌడ్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారని టాక్. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

కేజీఎఫ్, సలార్ సినిమాలతో దర్శకుడు ప్రశాంత్ నీల్ స్థాయి అమాంతం పెరిగింది. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తర్వాత సౌత్ నుంచి ఆ స్థాయి సినిమాలు తీయగల సత్తా ప్రశాంత్ నీల్‌కి ఉందని అంటారు. భారీ పాన్ ఇండియన్ ప్రాజెక్టులకు ప్రశాంత్ నీల్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు. సలార్ సినిమా ఆశించినంతగా ఆడకపోవడంతో కాస్త గ్యాప్ తీసుకున్నాడు. మధ్యలో అసలు సలార్ 2 ఉంటుందా? లేదా? అనే చర్చలు కూడా జరిగాయి. కానీ హెూంబలే, పృథ్వీరాజ్, ప్రశాంత్ నీల్ ఇలా అందరూ సలార్ 2 ఉంటుందని మాట్లాడుతూ వస్తున్నార.

సలార్ 2కి టైం పట్టేలా ఉందని ప్రశాంత్ నీల్ మొత్తం ఫోకస్‌ను ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మీద పెట్టాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ – నీల్ షూటింగ్ స్టార్ట్ అయింది. సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. షూటింగ్ ప్రారంభమైనట్టుగా మేకర్లు అధికారికంగా ప్రకటించారు. ఎన్టీఆర్ కూడా ఇక త్వరలోనే తాను కూడా జాయిన్ అవుతానని ట్వీట్ వేశాడు. వేలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో ప్రశాంత్ నీల్ షూటింగ్ చేస్తున్న ఫోటో నెట్టింట్లో బాగానే ట్రెండ్ అయింది.

రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న ఈ షూటింగ్‌లో భారీ క్రౌడ్ సన్నివేశాలను, యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన షాట్స్‌ని షూట్ తీస్తున్నారు. ఎన్టీఆర్ లేకుండానే ఈ షూట్ జరుగుతోందని సమాచారం. అతి త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌కి ఎన్టీఆర్ జాయిన్ కాబోతున్నారనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మార్చ్ మూడో వారం నుంచి ఎన్టీఆర్ ఆ సినిమా షూటింగ్‌లో పాల్గొనబోతున్నారు.

పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో ఎన్టీఆర్ లుక్ విభిన్నంగా ఉంటుందని సమాచారం అందుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ నటిస్తుందని టాక్ వినిపిస్తోంది. మరో ముఖ్య పాత్రలో టొవినో థామస్ కనిపించబోతున్నారని అంటున్నారు. ఈ సినిమాకు డ్రాగన్ అనే వర్కింగ్ టైటిల్‌ను పెట్టారని సమాచారం. త్వరలోనే సినిమా షూట్‌లో ఎన్టీఆర్ జాయిన్ కాబోతున్న నేపథ్యంలో ఫస్ట్ లుక్‌పై అభిమానులు ఆశలు పెట్టుకున్నారు.

ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రశాంత్ నీల్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తారేమో చూడాలి. మరో వైపు ఎన్టీఆర్ బాలీవుడ్ మూవీ 'వార్ 2' షూటింగ్‌లోనూ పాల్గొంటున్నారు. మరో కీలక షెడ్యూల్‌తో వార్ 2 షూటింగ్ పూర్తి కానుందని సమాచారం అందుతోంది. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న వార్ 2 లో ఎన్టీఆర్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ ప్రాజెక్టుల తరువాత మళ్లీ దేవర 2 మీద ఎన్టీఆర్ ఫోకస్ పెట్టనున్నాడు.

# ఒకే ఫ్రేమ్‌లో



టాలీవుడ్ ప్రముఖులు చాలా మంది ప్రస్తుతం ఫ్యామిలీతో కలిసి దుబాయ్ వెళ్లిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్, ఎన్టీఆర్, సుకుమార్ ఇలా అందరూ తమ తమ ఫ్యామిలీ మెంబర్లతో వచ్చారు. నమ్రత, ఉపాసన, ప్రణతి ఇలా అందరూ లేడీస్ పార్టీల్లో కలిసి సందడి చేస్తున్నారు. నమ్రత కంటిన్యూగా ఫోటోలను షేర్ చేస్తూ ఉన్నారు. ఇక ఉపాసన సైతం ఈ పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తూనే ఉన్నారు. షిర్డి సాయి సినిమా నిర్మాత మహేష్ రెడ్డి కొడుకు నితిష్ రెడ్డి పెళ్లి వేడుకకు టాలీవుడ్ ప్రముఖులంతా కదిలారు. ఈ పెళ్లి వేడుకలో అఖిల్ అయితే నాటు నాటు స్టెప్పులకు డ్యాన్స్ వేశాడు. నితీష్, కీర్తి పెళ్లి వేడుకల్లో టాలీవుడ్ టాప్ సెలెబ్రిటీలు ఫ్యామిలీస్‌తో సహా వచ్చి సందడి చేస్తున్నారు. ఇక ఇదే ఊపులో మన సెలెబ్రిటీలు అక్కడ జరిగిన ఇండియా పాకిస్థాన్ మ్యాచ్‌ని కూడా చూశారు. ఇక మన సెలెబ్రిటీల ఫోటోలు బయటకు వస్తుంటే అవి తెగ వైరల్ అవుతున్నాయి.



# క్షమాపణలు చెప్పిన ఛావా దర్శకుడు

ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన 'ఛావా' సినిమా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. ఇప్పటికే రూ.310 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు మేకర్స్ ప్రకటించారు. 'పుష్ప 2' తర్వాత సెకండ్ వీకెండ్‌లో రూ.100 కోట్లు సాధించిన బాలీవుడ్ మూవీగా రికార్డ్ సృష్టించినట్లు తెలుస్తోంది. ఇంతటి ఘన విజయం సాధించిన ఈ సినిమా చుట్టూ ఇప్పుడు ఓ వివాదం రాజుకుంది. సినిమాలో తమ పూర్వీకులను తప్పుగా చూపించారు అని గానోజీ, కన్హోజీ షిర్కే వారసులు ఆరోపిస్తున్నారు. దీనిపై న్యాయ పోరాటం చేయడానికి రెడీ అయ్యారు. 'ఛావా' చిత్ర బృందానికి గానోజీ, కన్హోజీ వారసులు ఇప్పటికే లీగల్ నోటీసులు పంపించారు. సినిమాలో తమ పూర్వీకులను అవమానిస్తూ ఉన్న సన్నివేశాలను తొలగించాలని అందులో పేర్కొన్నారు. లేకుంటే రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామంటూ హెచ్చరించారు. దాంతో దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టారు. గానోజీ, కన్హోజీ వారసులతో ఫోన్‌లో మాట్లాడి క్షమాపణలు చెప్పారట. గానోజీ, కన్హోజీలను తప్పుగా చూపించే ఉద్దేశం తమకు లేదని, అందుకే సినిమాలో వారు ఏ ప్రాంతానికి చెందినవారనేది చూపించలేదని అన్నారట. ఈ మేరకు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

సినిమాలో శంభాజీ మహారాజ్ ఎంతో నమ్మకం పెట్టుకున్న గానోజీ, కన్హోజీలు ఔరంగజేబుతో కలుస్తారు. వారు ఇచ్చిన సమాచారం కారణంగానే శంభాజీని ఔరంగజేబు పట్టుకున్నారనే విధంగా 'ఛావా' సినిమాలో చూపించారు. ఆ సన్నివేశాలను గానోజీ, కన్హోజీ వంశస్తులు తప్పుబడుతున్నారు. అందుకు తగ్గ ఆధారాలు లేకుండా తమ పూర్వీకులను ఎలా తప్పుగా చూపిస్తారని దర్శకుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ క్షమాపణలు చెప్పారు.

'ఛావా' సినిమాలో శంభాజీ మహారాజ్ గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటించింది. ఔరంగజేబు గా అక్షయ్ ఖన్నా నటించారు. ఇప్పటికే ఈ సినిమాని పలువురు రాజకీయ ప్రముఖులు ప్రశంసించారు. భారత ప్రధాని మోదీ సైతం ఈ సినిమాపై మాట్లాడారు. దేశం మొత్తం ఛావా గాలి వీస్తోందని ఆయన అన్నారు.

# కలిసి వస్తుందా? కొంప ముంచుతుందా?

సందీప్ కిషన్ మజాకా ట్రైలర్ చూసిన తరువాత సినిమా మీద అందరికీ ఓ క్లారిటీ అయితే వచ్చి ఉంటుంది. కాస్త క్రింజ్ కామెడీ టైపులా మజాకా కనిపిస్తోంది. కానీ ఇందులో ఉన్న ఎమోషన్ కనుక జనాలకు కనెక్ట్ అయితే సినిమా హిట్ అవుతుంది. ఇక ఈ ఎమోషన్‌కు తగ్గ కామెడీ ట్రాక్ కూడా సెట్ అయితే మాత్రం వంద కోట్లు వచ్చే అవకాశం కూడా ఉంది. తాజాగా మజాకా టీం ఓ నిర్ణయం తీసుకుంది. ట్రెండ్‌ను ఫాలో అవుతూ పెయిడ్ ప్రీమియర్లకు ఓకే చెప్పేసినట్టుగా కనిపిస్తోంది. అసలే ఇప్పుడు టాలీవుడ్‌లో ఈ పెయిడ్ ప్రీమియర్ల కల్చర్ నడుస్తోంది. పెద్ద సినిమాలు అయితే మిడ్ నైట్ షోల ట్రెండ్ నడుస్తోంది. ఇలా చిన్న చిత్రాలు, మిడ్ రేంజ్ చిత్రాల మేకర్లు తమ కంటెంట్ మీద నమ్మకం ఉంటే.. పెయిడ్ ప్రీమియర్లకు వెళు తున్నారు. మరి మజాకా లాంటి అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్లకు పెయిడ్ ప్రీమియర్లు అంటే.. కలిసి వస్తుందా? కొంప ముంచుతుందో చూడాలి.

క్రింజ్ కామెడీ, బోరింగ్ అనే మాటలు బయటకు వస్తే మాత్రం డే వన్ నుంచే మజాకాకు



గండం మొదలవుతుంది. ఒక వేళ పెయిడ్ ప్రీమియర్ల నుంచి మంచి టాక్ వస్తే మాత్రం మొదటి రోజు నుంచే ఊపందుకుంటుంది. కానీ ఒక్కసారి ఒక చోట షో పడ్డాక అసలు టాక్‌ను బయటకు రాకుండా ఆపలేం. ఈ పెయిడ్ ప్రీమియర్లతో ఎంత లాభం ఉంటుందో అంతే నష్టం కూడా ఉంటుంది. మేకర్లు తమకు కంటెంట్ మీద నమ్మకం ఉండి, సినిమా మీద ఎంతో నమ్మకం ఉంటే తప్పా ఆ ఆప్షన్‌ను ఎంచుకోరు. మరి మజాకా మూవీకి మంచి పాజిటివ్ టాక్ వచ్చి సందీప్ కిషన్‌కు మరో హిట్ వస్తే లెక్కలన్నీ మారిపోతాయి. సందీప్ కిషన్ ఈ మూవీతో కెరీర్ హయ్యస్ట్ కొడతానని, నంబర్ల గురించి అంతా మాట్లాడుకుంటారని కూడా చెబుతున్నాడు.

# దిల్ రాజు పట్టించుకుంటాడా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ షణ్ముగం దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. తమ ప్రొడక్షన్ లో గోల్డెన్ జూబ్లీ 50వ సినిమా కావడంతో భారీగా ఖర్చు పెట్టి సినిమా తీశారు. 'గేమ్ ఛేంజర్' మూవీ టీం తమను మోసం చేసిందంటూ కొందరు జూనియర్ ఆర్టిస్టులు తాజాగా గుంటూరు పోలీస్ స్టేషన్లో కంప్లెయింట్ చేసారు. సినిమా షూటింగ్ కోసం గుంటూరు, విజయవాడ నుండి హైదరాబాద్ కి 350 మంది వెళ్లామని, కోడైరెక్టర్ స్వర్గం శివ తమకు రూ.1200 ఇస్తానని ఒప్పుకొని డబ్బులు ఇవ్వట్లేదని ఆరోపంచారు. ఈ మేరకు ఆర్టిస్ట్ తరుణ్ తో సహా పలువురు పోలీసులకు ఫిర్యాదు చేసారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని, స్వర్గం శివపై చర్యలు తీసుకోవాలని కోరారు."శంకర్ ఆధ్వర్యంలో 'గేమ్ చేంజర్' సినిమా చేశాం. దర్శకుడు శంకర్, నిర్మాత దిల్ రాజు చొరవ తీసుకొని మాకు డబ్బులు ఇప్పించి తగిన న్యాయం చేయాలి. మోసం చేసిన స్వర్గం శివను తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసులను కోరుతున్నాం" అని జూనియర్ ఆర్టిస్టులు అన్నారు. గేమ్ ఛేంజర్ మూవీ ఆర్టిస్టులకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేసారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,